

# విభారే

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 02 జూలై 2021 సంపుటి : 02 సంచిక :341 పేజీలు : 4 వెల : రూ 3-00


## ఈ-నామ్‌పై రైతులకు అవగాహన పెరగాలి : మోదీ




న్యూఢిల్లీ : డిజిటల్ ఇండియా వార్షికోత్సవాల సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వివిధ వర్గాల ప్రజలతో గురువారం సంభాషించారు. విద్యార్థుల నుంచి రైతుల వరకు అనేక మంది ఆయనతో మాట్లాడారు. డిజిటల్ విధానాలను ఉపయోగించుకోవడం వల్ల తమ జీవితాలు ఏ విధంగా సుఖవంతమయ్యాయో వివరించారు. ఉత్తర ప్రదేశ్‌లో దీ పథకం లబ్ధిదారు సుహానీ సాహు మాట్లాడుతూ, తాను ఐదో తరగతి చదువుతున్నానని చెప్పారు. దీక్ష పథకం వల్ల తన చదువు మరింత ఇంటరాక్టివ్, ఆనందమయం అయిందని చెప్పారు. తమకు వాట్సాప్‌లో ఓ లింక్ వస్తుందని, తాను దీని ద్వారా అనేక విషయాలు నేర్చుకుంటున్నానని తెలిపారు. చాలా కార్టూన్లను కూడా చూడగలుగుతున్నానన్నారు. దీక్ష పథకం జాతీయ స్థాయిలో టీచర్లకు డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అందజేస్తోంది. ఈ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా టీచర్లకు అత్యాధునిక డిజిటల్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు. మహారాష్ట్ర రైతు ప్రహ్లాద్ బోర్ఘడ్ మాట్లాడుతూ, ఈ-నామ్ (నేషనల్ అగ్రికల్చరల్ మార్కెట్) వేదిక తనకు చాలా ఉపయోగపడుతోందన్నారు. తనవంటి చిన్నతరహా రైతులకు మేలు జరుగుతోందన్నారు. 2018 నుంచి ఈ వేదికను తాము ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. తమ వ్యవసాయ ఉత్పత్తులకు ఎక్కువ ధర వస్తోందని, తాము సౌకర్యవంతంగా అమ్ముకోగలుగుతున్నామని తెలిపారు. తమ వంటి రైతులు ఎక్కడికీ వెళ్ళలేరని, డిజిటల్ విధానం వల్ల తమకు రవాణా భారం తగ్గిందని వివరించారు. ప్రధాని మోదీ స్పందిస్తూ, ఇటువంటి విషయాలను ఇతర రైతులకు కూడా తెలియజేయాలని కోరారు. ఈ విధంగా అందరు రైతులకు అవగాహన కలిగితే ఈ-నామ్‌పై నమ్మకం పెరుగుతుందన్నారు. డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని 2015 జూలై 1న ప్రారంభించారు. మోదీ గురువారం మాట్లాడుతూ, డిజిటల్ విధానాలను ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో టెలిమెడిసిన్‌ను మరింత ఎక్కువ మంది ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ-నామ్‌పై రైతుల నమ్మకం పెరగాలన్నారు.

# బీమా పూర్తి ఖర్చు బాధ్యత ప్రభుత్వానిదే: సీఎం జగన్



తాడేపల్లి: నూతన మార్గదర్శకాలతో కూడిన ‘వైఎస్ఆర్ బీమా’ పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వర్చువల్‌గా ప్రారంభించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారందరికీ వర్తించే ఈ పథకం కింద కుటుంబ పోషకులు సహజ మరణం పొందినా, ప్రమాదవశాత్తు చనిపోయినా పరిహారం అందేలా వైఎస్సార్ బీమా పథకానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నానని, రూ.5లక్షల వార్షిక ఆదాయం ఉన్నవారిని ఆరోగ్యశ్రీలో చేర్చామని తెలిపారు. వేయికి పైగా రోగాలను గుర్తించి ఆరోగ్యశ్రీలో చేర్చామని, కుటుంబ పెద్దను కోల్పోయిన పేద కుటుంబాలకు వైఎస్ఆర్ బీమా అమలు చేస్తామని సీఎం జగన్ పేర్కొన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ‘వైఎస్ఆర్ బీమా’ అమలు చేస్తామని, 155214 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ‘వైఎస్ఆర్ బీమా’పై సందేహాలు నివృత్తి చేసుకోవాలని సీఎం జగన్ తెలిపారు. 18 నుంచి 50 ఏళ్ల వ్యక్తి సహజ మృతికి రూ.లక్ష సాయం, 18 - 70 ఏళ్ల వ్యక్తి ప్రమాదంలో మరణించినా, అంగవైకల్యానికి రూ.5లక్షల బీమా అందిస్తామన్నారు. పేద కుటుంబాలపై భారం పడకుండా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. ఈ పథకం నుంచి 2020 ఏప్రిల్ నుంచి కేంద్రం తప్పుకుందని, పేదలకు మేలు చేయాలని మొత్తం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. బీమా చెల్లింపునకు అయ్యే పూర్తి ఖర్చు బాధ్యత ప్రభుత్వానిదేనని, 2021-22 ఏడాదికి 1.32కోట్ల పేద కుటుంబాలకు రూ.750 కోట్లతో బీమా కల్పిస్తామని తెలిపారు. ఇప్పటివరకు రెండెళ్లలో మొత్తం రూ.1,307 కోట్ల మేర బీమా రక్షణ అమలులో ఉందని తెలిపారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ‘వైఎస్ఆర్ బీమా’ అమలు చేస్తామని, 155214 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ‘వైఎస్ఆర్ బీమా’పై సందేహాల నివృత్తి చేస్తామని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాలకు పూర్తి బాధ్యతలు అప్పగించామని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.

## మితిమీరుతున్న నీటి మంటలు

హైదరాబాద్, జూలై 1, (న్యూస్ పల్స్)లుగు రాష్ట్రాల మధ్య జల జగడం తారాస్థాయికి చేరుకుంది. కృష్ణాజలాల వాటాలు, ప్రాజెక్టుల నిర్మాణంపై ఒకరిపై ఒకరు మాటలదాడి పెంచేశారు. రెండు రాష్ట్రాల్లో మంత్రులు నీళ్లపై మాటల యుద్ధం పెంచారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి నీటిపారుదల శాఖామంత్రి అనిల్ కుమార్ యాదవ్ తెలంగాణ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చెయ్యగా.. తెలంగాణ నుంచి విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి కూడా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శ్రీశైలం ప్రాజెక్టు కట్టిందే జల విద్యుత్ కోసమని, జల విద్యుత్ ఉత్పత్తిని ఆపమనే హక్కు ఎవరికి లేదని తెలంగాణ విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి స్పష్టంచేశారు. ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్ జలవిద్యుదుత్పత్తిపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఏపీ ప్రభుత్వం ఏకపక్షంగా, అహంకార దోరణితో వ్యవహరిస్తోందని, మా ఇష్టమొచ్చినట్లు మేము చేస్తాం.. మేము చెప్పినట్లు మీరు చేయాలి అన్నట్లుగా ఏపీ ప్రభుత్వ తీరు ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో నీరు అందుబాటులో ఉన్నంత సేపు విద్యుత్ ఉత్పత్తి చేసి తీరుతామని, అలా చేయకుండా తెలంగాణను ఆపే శక్తి ఎవరికి లేదన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల, జూరాలలో విద్యుత్ ఉత్పత్తి తెలంగాణ హక్కు అని, ఎవరో ఆర్డర్ వేస్తే వినాల్సిన అవసరం మాకు లేదన్నారు. కృష్ణా నీటిలో మా వాటాలో ఒక్క నీటి చుక్కను కూడా వదులుకోమని, ఆంధ్రప్రదేశ్ దొంగదారిలో, అక్రమ పద్దతిలో నీటిని తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. పాతరోజులు ఇక లేవని.. తెలంగాణ ఇప్పుడు స్వరాష్ట్రంగా ఏర్పడిందని, ఎవరి చెప్పుచేతుల్లోనూ తెలంగాణ ప్రజలు లేరని, మీ బానిసలు అధికారంలో లేరని జగదీష్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్, పోతిరెడ్డిపాడు విషయంలో ముందు మీ అక్రమ నిర్మాణాలు మానేసి ముందుకు రావాలని మంత్రి సూచించారు. అంతకుముందు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన జలాలకు లోబడే ప్రాజెక్టులు కడుతున్నామని నీటిపారుదల శాఖ మంత్రి అనిల్ స్పష్టం చేశారు. “తెలంగాణ మంత్రులు రెచ్చగొట్టే భాషను వాడుతున్నారు. వైఎస్‌ను అవమానించేలా తెలంగాణ మంత్రులు మాట్లాడటం సరికాదు. సాగునీటి అవసరాల తర్వాతే విద్యుత్ ఉత్పత్తి ఉండాలని, తక్కువ సమయంలో నీళ్లు తీసుకోవాలంటే సామర్థ్యం పెంచక తప్పదని, అవసరమైతే ఎంతదూరమైనా వెళ్తాం.”అన్నారు.

ఎవరినైనా ఎదురిస్తా : షర్మిల

తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదంపై వైఎస్ షర్మిల స్పందించారు. ఈ వ్యవహారంలో ఆమె మరోసారి తెలంగాణకు అనుకూలంగా మాట్లాడారు. తెలంగాణ ప్రయోజనాల కోసం తాము పోరాడతామని చెప్పారు. రాష్ట్రం కోసం, నీటి కోసం ఎవరినైనా ఎదిరించేందుకు నేను సిద్ధమే అని షర్మిల అన్నారు. అంతేకాదు తెలంగాణకు ఒక్క నీటి చుక్క అన్యాయం జరిగినా సహించబోమని హెచ్చరించారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. నీటి కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.

తెలంగాణ మంత్రులు ఏపీని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. ఏపీ మంత్రులు సైతం అంతే ధీటుగా స్పందిస్తున్నారు. ఎదురు దాడికి దిగారు. నీటి విషయం ఏపీకి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణకు మద్దతుగా షర్మిల చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో ఆసక్తికరంగా మారాయి. పొలిటికల్ హీట్ ని మరింత పెంచాయి. తెలంగాణలో రాజన్న రాజ్య స్థాపనే లక్ష్యంగా పార్టీని స్థాపించబోతున్నట్లు షర్మిల తెలిపారు. అందరికీ ఉచితంగా విద్య, వైద్యాన్ని అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. తమ పార్టీ కులాలకు, మతాలకు అతీతంగా ఉంటుందని అన్నారు. అంతర్జాతీయ సోషల్ మీడియా దినోత్సవం సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యం నిలబడటానికి నాలుగు స్తంభాలు చాలా ముఖ్యమని? అవి కూడా చేయలేనిది చేసేదే ఫిఫ్త్ ఎస్టేట్ అని? అదే సోషల్ మీడియా అని చెప్పారు. నెటిజన్ల మద్దతు లేకుండా తాను ఏమీ చేయలేనని అన్నారు.

## ‘సెక్షన్12 యాక్ట్ 2020ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్


విశాఖ: ఏపీ డెవెలప్ కార్పొరేషన్ సెక్షన్ 12 యాక్ట్ 2020ని సవాల్ చేస్తూ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిని విశాఖ తూర్పు టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ తరపు న్యాయవాది దాఖలు చేశారు. విశాఖ ప్రభుత్వ ఆస్తుల తనఖా రాజ్యాంగ




విరుద్ధమన్నారు. ప్రభుత్వ ఆదాయం రాజ్యాంగ అధికారణ 266, 204 ప్రకారం కన్సిడెంట్ డిపాజిట్ చేయాలన్నారు. టాక్స్, ఇతర ఆదాయాలు కాన్సిడెంట్ ఫండ్‌లో జమచేయాలని పిటిషనర్ అన్నారు. కానీ ప్రభుత్వం ఎక్సైజ్ ఆదాయాన్ని కాన్సిడెంట్ ఫండ్‌లో జమచేయకుండా ఏపీ డెవెలప్ కార్పొరేషన్‌కు మళ్లించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ పిటిషన్ శుక్రవారం విచారణకు వచ్చే అవకాశముంది.

## ఏపీలో కొత్తగా 3,841 కరోనా కేసులు..

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసుల సంఖ్య రోజురోజుకూ గణనీయంగా తగ్గుముఖం పడుతోంది. గత 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 90,574 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 3,841 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. నిన్న ఒక్కరోజే కరోనా బారిన పడి 38 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 12,744 కు చేరింది. గడిచిన 24 గంటల్లో 3,963 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 18 లక్షల 42 వేల 432 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 38,216 యాక్టివ్ కేసులు ఉన్నాయి. రాష్ట్రంలో నేటి వరకు 2,20,84,192 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.




## చంద్రబాబు ఎక్కడ దాక్కున్నారు?: మంత్రి బాలినేని

### కష్టకాలంలో దాక్కుని.. ఇప్పుడు దొంగ దీక్షలా..

### చంద్రబాబుపై మంత్రి బాలినేని ఫైర్



ప్రకాశం జిల్లా: కరోనా కష్టకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు ఎక్కడ దాక్కున్నారని మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కష్టకాలంలో దాక్కుని ఇప్పుడు దొంగ దీక్షలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయని.. వాటిని పక్కదారి పట్టించడానికే చంద్రబాబు డ్రామాలాడుతున్నారని ధ్వజమెత్తారు. జడ్పీటీసీ ఎన్నికలను బహిష్కరించినప్పుడే ప్రతిపక్షం పోయిందన్నారు. టీడీపీని బీజేపీలో విలీనం చేయడం మంచిదని మంత్రి బాలినేని ఎద్దేవా చేశారు.

## సేంద్రియ వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించాలి: కన్నబాబు

### సేంద్రియ వ్యవసాయ పాలసీపై మంత్రి కన్నబాబు సమీక్ష

అమరావతి: రాష్ట్రంలో సేంద్రియ వ్యవసాయ పాలసీ తీసుకొచ్చేందుకు ఆర్గానిక్ ఫార్మింగ్ ఉన్నతాధికారుల కమిటీతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు గురువారం సమావేశమయ్యారు. రైతులకు రెట్టింపు ఆదాయం, నాణ్యమైన ఉత్పత్తులు, భూసారాభివృద్ధి, ప్రజారోగ్యం ప్రధాన లక్ష్యాలుగా సేంద్రియ వ్యవసాయ పాలసీ వుండాలని సీఎం జగన్ ఆదేశించారని మంత్రి కన్నబాబు అన్నారు. రైతాంగానికి మేలు చేసే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల్లో రైతులకు రసాయనాలు, పురుగు మందుల వినియోగం తగ్గించేలా అవగాహనా పెంచాలని ఆయన సూచించారు. బయో ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, ఇతర రసాయనాల వినియోగంపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. డిమాండ్ మేరకే ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకోవాలని.. సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై విస్తృతంగా రైతుల్లో అవగాహనా పెంచాలన్నారు. కొత్త పంటల సాగు ప్రారంభం నుంచే వారిని సేంద్రియ వ్యవసాయ విధానంపై ప్రోత్సాహించాలన్నారు. కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల సూచనలు అభిప్రాయాలను సేకరించి ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే ఆర్గానిక్ పాలసీని తీసుకొస్తామని మంత్రి కన్నబాబు అన్నారు.



## జీఎస్టీకి నాలుగేళ్లు..

### ట్యాక్స్ బేస్ రెట్టింపైందన్న నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ: ఇండియాలో సుమారు మూడు దశాబ్దాల తర్వాత తీసుకొచ్చిన అతిపెద్ద ఆర్థిక సంస్కరణ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ). ఇది తొలిసారి అమలై నాలుగేళ్లవుతోంది. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడారు. పన్నుల వ్యవస్థ స్థిరత్వానికి చేసిన ఈ ప్రయత్నంలో చాలా వరకూ సవాళ్లను అధిగమించినట్లు ఆమె చెప్పారు. జీఎస్టీ అమలు ప్రారంభమైనప్పటి నుంచీ ఇప్పటి వరకూ ట్యాక్స్ బేస్ రెట్టింపైనట్లు తెలిపారు. అంతకుముందు 66.25 లక్షలుగా ఉన్న ట్యాక్స్ బేస్ ఇప్పుడు 1.28 కోట్లకు చేరినట్లు నిర్మల వెల్లడించారు. తాజాగా వరుసగా ఎనిమిదో నెల కూడా జీఎస్టీ వసూళ్లు రూ.లక్ష కోట్లు దాటడం గమనార్హం. ఏప్రిల్‌లో అయితే అత్యధికంగా రూ.1.41 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. జీఎస్టీని అమలు చేయడంలో సహకరించిన దేశ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు. ఈ కొత్త పన్ను విధానం వల్ల ఏకీకృత మార్కెట్, పన్ను మీద పన్ను విధానం తొలగింపు, వస్తుసేవల్లో పెరిగిన పోటీతత్వం వల్ల ఆర్థిక వృద్ధి వేగం పెరిగిందని ఆమె వెల్లడించారు.



# సంపాదకీయం

శుక్రవారం 02 జూలై 2021

## మూడో ఫ్రంట్ తో కమలం ఆశలు

దేశంలో మూడో ఫ్రంట్ వస్తుందంటూ సాగుతున్న ప్రచారం బీజేపీకి పండుగలా కనిపిస్తోంది. అందులోనూ సవాలక్ష విభేదాలున్న పార్టీలు అన్నీ కలిపి జట్టు కడతామంటున్నాయి. కమలం పార్టీని కట్టడి చేయాలంటే తమ మధ్య ఉన్న సైద్ధాంతిక వైరుధ్యాలు, ఆధిపత్య పోరును పక్కన పెట్టి ఫ్రంట్ లో భాగస్వామ్యం వహించాలనేది మేధావుల సూచన. కానీ కాంగ్రెసు పార్టీ ఇప్పటికే ఒక కూటమికి సారథ్యం వహిస్తోంది. దానిని కాదంటూ మరో కుంపటి పెట్టడానికి హస్తం పార్టీ అంగీకరించే ప్రసక్తే లేదు. అన్ని పార్టీలు తమతో కలిసి రావాలని కాంగ్రెసు కోరుకుంటోంది. ఇంతవరకూ కాంగ్రెసుతో కలిసి నడిచిన పార్టీలు వివిధ రాష్ట్రాల్లో దానిని వదిలించుకోవాలని చూస్తున్నాయి. తమ పార్టీలకు కాంగ్రెసు అదనపు బారంగా భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెసు లేకుండా ఫ్రంట్ కట్టడం సాధ్యమా? ఒకవేళ రాజకీయ అవసరాల కోసం గుంపుగా చేరినా మనుగడ సాగించగలదా? అన్న ఆసక్తి ఏర్పడుతోంది. శరద్ పవార్, యశ్వంత్ సిన్హా వంటి నాయకులు కూటమి పేరు బహిరంగంగా చెప్పకుండా లోపాయకారీ సమావేశాలను దశలవారీగా నిర్వహించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. తొలి సమావేశానికి శరద్ పవార్ ఆతిథ్యమిచ్చారు. వీటన్నిటికీ తెరచాటు వ్యూహం ప్రశాంత్ కిశోర్ నిర్వహిస్తున్నారు. దేశ రాజకీయాల్లో కీలకమైన ఈ పరిణామం ఎటు దారి తీస్తుందోనన్న ఆసక్తి వ్యక్తమవుతోంది. పార్టీలన్నిటికీ కలవాలని ఉంది. అయితే అది సైద్ధాంతికంగా కాదు. అన్ని రాష్ట్రాల్లోనూ అధికారాన్ని బీజేపీ క్రమేపీ స్థిర పరుచుకుంటోందనే భయమే వాటిని ఒక గూటికి చేరుస్తోంది. ఒక్కసారి అధికారం బీజేపీ వశమైతే శాశ్వతంగా అక్కడ తిష్ట వేస్తుంది. బీజేపీ బలపడిన తర్వాత ప్రాంతీయ పార్టీలు ప్రాబల్యం కోల్పోతున్నాయి. అందుకే ప్రాంతీయ నేతలు తమ హవా చూపించాలంటే బీజేపీని నివారించడం అనివార్యంగా భావిస్తున్నారు. జాతీయ పార్టీ కాంగ్రెసు నుంచి గడచిన మూడు దశాబ్దాల్లో ఇటువంటి భయం ఎన్నడూ ఎదురు కాలేదు. కమలం పార్టీ మాత్రం కలవరం కలిగిస్తోంది. ఢిల్లీలో పదిహేనుమంది ప్రముఖ నేతల సమావేశాన్ని ఈ కోణంలోనే చూడాలి. ఎన్సీపీ, తృణమూల్, ఆప్, సీపీఐ నాయకులు బహిరంగమవుతున్నారు. ఆర్జెడీ, జేడీఎస్, సీపీఎం వంటి పార్టీలు సైతం ఈ చర్చలను స్వాగతిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయాలకు అవసరమైన ప్రత్యామ్నాయ అజెండాను ప్రాథమికంగా తయారు చేయడం లక్ష్యంగా చర్చలకు శ్రీకారం చుట్టారు. అయితే కేవలం రాజకీయ ప్లాట్ ఫామ్ గా కాకుండా దేశంలోని మేధోవర్గాలను సైతం కలుపుకు పోవాలనేది ఎత్తుగడ. వివిధ రంగాలకు చెందిన జావేద్ అక్తర్, కరణ్ థాపర్ వంటి వారినీ భాగస్వాములను చేస్తున్నారు. దీనివల్ల ప్రజల్లో విస్తృతమైన మద్దతు లభిస్తుందనేది అంచనా. కాంగ్రెసు నేతృత్వంలోని యూపీఏ కూటమిలో చీలిక తేగలిగితే మాత్రమే కొంతవరకూ మూడో ఫ్రంట్ సక్సెస్ సాధించేందుకు అవకాశం ఉంటుంది. దేశవ్యాప్తంగా బీజేపీకి ప్రదాన ప్రత్యర్థి కాంగ్రెసు మాత్రమే. ప్రాంతీయ నేతలు ఎన్ని ఎత్తుగడలు వేసినా ప్రజాక్షేత్రంలో ఇతర పార్టీలకు పాన్ ఇండియా ఇమేజ్ లేదు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, హిమాచల ప్రదేశ్, ఉత్తరాఖండ్, కర్ణాటక వంటి చోట్ల కాంగ్రెసు , బీజేపీలు ముఖాముఖి తలపడుతున్నాయి. ఈశాన్య రాష్ట్రాలు, ఇతర ప్రాంతాలతో కలుపుకుంటే 200 పైచిలుకు స్థానాలలో హస్తం , కమలం పార్టీలే ముఖాముఖి పోటీ చేస్తున్నాయి. ఇతర మిత్రపక్షాలను కలుపుకుంటే మరో 70 స్థానాలు కాంగ్రెసు కూటమికి బీజేపీకి మధ్య పోటీ ఉంటుంది. దాదాపు లోక్ సభ సీట్లలో సగం పోటీ కాంగ్రెసు, కమలం మధ్యనే కేంద్రీకృతమై ఉంటుంది. అటువంటి స్థితిలో కాంగ్రెసును పక్కన పెట్టి చేసే ప్రయత్నాలు పెద్దగా రాణించవని ఎవరినడిగినా చెప్పేస్తారు. అయితే తొలి దశలో ఇతర పక్షాల మధ్య ఏకాభిప్రాయం వచ్చాక హస్తం పార్టీని కూడా అభ్యర్థించేందుకు రాయబారం నడిపేందుకూ చాన్సులున్నాయి. పెద్ద ప్రాంతీయ పార్టీలు బీజేపీతో పాటు కాంగ్రెసు ప్రాధాన్యాన్ని కూడా తగ్గించాలనే యోచన చేస్తున్నాయి. సమాజ్ వాదీ, ఎన్సీపీ, తృణమూల్, ఆప్ వంటి పార్టీలు ఈవిషయంలో ముందు వరసలో ఉన్నాయి. కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తనకు పెద్ద అవకాశాలు లభించలేదనేది ఎన్సీపీ అధినేత పవార్ ఆరోపణ. ప్రదాని పదవి దక్కకపోయినా ఉప ప్రధాని, రాష్ట్రపతి వంటి పదవులకు తాను అర్హుడిననేది ఆయన ఆలోచన. బీజేపీతోనూ పవార్ కు శతృత్వం లేదు. కానీ బీజేపీ అప్పగించే పదవులు ఆయనకు సంత్రుప్తి నివ్వవు. ముఖ్యమంత్రి పదవిని వదులుకోవడానికి ఇష్టపడక మహారాష్టలో చిరకాల మిత్రపక్షమైన శివసేననే బీజేపీ పక్కన పెట్టేసింది. అంటే పదవుల విషయంలో రాజీ లేదనే సంకేతాలనే ఇచ్చింది. బిహార్ లో మాత్రం నితీశ్ కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చింది. అది వ్యూహాత్మక ఎత్తుగడ. తాను కాదంటే నితీశ్ ఆర్జెడీతో చేతులు కలుపుతాడు. అందుకే బీజేపీ తన ప్రయోజనాలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటుంది. పవార్ కూడా అదే రకమైన ఎత్తుగడలతో రాజకీయం నడుపుతారు. త్యాగం చేయకుండా పార్టీ , వ్యక్తిగత ప్రయోజనాలకే పెద్ద పీట వేయడం పవార్ కు అలవాటు. ఇటువంటి నేపథ్యంలో కాంగ్రెసు పార్టీ మూడో ఫ్రంట్ నాయకుల ప్రయత్నాలను మనసారా ఆహ్వానించే పరిస్థితి లేదు. గతంలో కేంద్రంలో రెండు సందర్భాల్లో కాంగ్రెసు పార్టీ ఇతర కూటములకు మద్దతిచ్చింది. కానీ తాత్కాలికంగా మాత్రమే. తొమ్మిదో దశకం మొదట్లో చంద్రశేఖర్ నాయకత్వంలోని కూటమికి మద్దతిచ్చి రోజుల వ్యవధిలోనే కూల్చేసింది. 96లో యునైటెడ్ ఫ్రంట్ కు మద్దతిచ్చింది. అది కూడా రెండేళ్లకే కూలిపోయింది. అందువల్ల ఇతర పార్టీల ప్రయోజనాల కోసం ఏడేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న హస్తం పార్టీ త్యాగం చేయాలనుకోదు. పైపెచ్చు ఈ కూటమి బలపడుతుందని కాంగ్రెసువాదులకు అనుమానం ఏర్పడితే అక్కడక్కడా బీజేపీకి సహకరించే ప్రమాదం కూడా లేకపోలేదు. ప్రస్తుతమున్న రాజకీయ వాతావరణంలో ముఖాముఖి పోటీ ఏర్పడాలంటే కాంగ్రెసు చుట్టూ ఇతర పార్టీలు చేరితేనే మేలు. జాతీయంగా గట్టి కూటమి ఏర్పడుతుంది. హస్తం పార్టీని ఆవల పెట్టి ఎన్ని సార్లు భేటీలు జరిగినా, మంతనాలు నిర్వహించినా విఫల ప్రయత్నాలే.

# సైలెంట్ మూడ్ లోకి జనసేనాని




విజయవాడ, జూలై 1, (న్యూస్ పల్స్)ఏపీ రాజకీయాల్లో చూసుకుంటే ఇది కీలకమైన పరిణామమే. ప్రతీ దాని మీద విమర్శలు చేసే పవన్ కళ్యాణ్ కొన్నాళ్ళుగా సైలెంట్ మోడ్ లోకి వెళ్ళిపోయారు. కరోనా నేపథ్యంలో ఆయన హైదరాబాద్ కే పరిమితమైనా కూడా పత్రికా ప్రకటనలు మాత్రం ఆయన పేరిట వచ్చేవి. ఇక ఏపీలో జగన్ సర్కార్ ఏ చిన్న తప్పు చేసినా పవన్ చీల్చిచెండాడేవారు. అయితే ఇపుడు పవన్ కళ్యాణ్ ఫుల్ సైలెంట్ అంటున్నారు. మరో వైపు ఆయన సినిమా షూటింగులతో బిజీ అయ్యారా అంటే అది కూడాలేదు. ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నా కూడా ఎందుకు పవన్ కళ్యాణ్ మాట్లాడడం లేదు అన్న చర్చ అయితే వస్తోంది. ఇదొక్కటే కాదు ఏపీలో బీజేపీ విషయంలోనూ పవన్ కళ్యాణ్ పెద్దగా స్పందిస్తున్న దాఖాలు లేవు. బీజేపీది ఒంటరి పోరుగా మారుతోంది. ఆ పార్టీ వైసీపీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా తనకున్నకొద్దిపాటి బలంతో కార్యక్రమాలు నిర్వహిస్తూంటే జనసేన మాత్రం ఎక్కడా కనిపించడంలేదు. మరి మిత్ర పక్షం ఎందుకు అలా దూరంగా ఉండిపోతోంది, దీని వెనక ఆ పార్టీ పెద్దల గైడ్ లైన్స్ ఏమైనా ఉన్నాయా అన్న సందేహాలు కూడా వస్తున్నాయి. ఇక ఈ సంగతి వారూ వీరూ కాదు, బీజేపీ మిత్రులే గ్రహించేసారుట. ఎందుకో పవన్ కళ్యాణ్ గతంలోలా లేరు అన్నది కమల శిబిరంలో వినిపిస్తున్న తాజా మాట. పవన్ కళ్యాణ్ ఏడేళ్ళుగా చాలా హడావుడి చేశారు. పొత్తులు ఎత్తులు అన్నీ కూడా ఈ మధ్యకాలంలోనే ఫుల్ గా వాడేశారు. ఎర్రన్నలతో దోస్తీ కట్టిన ఆయనే కమలం నీడనా చేరారు. మరి ఇపుడు ఆ పార్టీతోనూ రాం రాం అనేస్తే జనాలలో చులకన అవుతారు. బొత్తిగా నిలకడలేని తత్వమని ఆ వెంటనే విమర్శలు కూడా వస్తాయి. అందుకే సుదీర్ఘ ఆలోచనలలో మునిగితేలుతున్న పవన్ కళ్యాణ్ ఆ గ్యాప్ ని సైలెంట్ తో నింపేశారు అంటున్నారు. ఏపీ రాజకీయ ముఖ చిత్రం లో ఇంకా క్లారిటీ లేదు. అలాగే దేశంలో మోడీ ఇమేజ్ పూర్తిగా డ్యామేజ్ అయిందా లేదా అన్నది కూడా తెలియడంలేదు. దాంతో కొన్నాళ్ళు ఓపిక పట్టి ఆ మీద తలాక్ అనేయడానికే జనసేనాని వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నారు అంటున్నారు. అయితే పవన్ కళ్యాణ్ బంధం తెగిపోకూడదని బీజేపీలో గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయట. ఆయన ఉంటేనే ఏపీలో పొలిటికల్ గ్లామర్ కొంత అయినా నిలుస్తుందని కాషాయధారులు అంటున్నారు. ఈ నేపథ్యంలోనే పవన్ కళ్యాణ్ కేంద్ర మంత్రి అవుతాడు అన్న రూమర్స్ కూడా పుట్టుకువచ్చాయని అంటున్నారు. అయితే మోడీ అమిత్ షాల దగ్గర ఊ ముచ్చట ఉందా లేక బీజేపీలో కొందరు పుట్టించిన పుకారా అన్నదే తెలియడంలేదుట. పవన్ కళ్యాణ్ సైతం ఇలాంటివి తన మీద వస్తున్నా అసలు నోరు మెదపడంలేదు అంటే ఆయన కూడా ఇలాంటి రాజకీయం చూసి చాలానే నేర్చుకున్నాడు అంటున్నారు. మొత్తానికి బీజేపీ విషయంలో పూర్తిగా తేల్చుకున్నాకే ఏపీ రాజకీయాల మీద పవన్ సీరియస్ గా దృష్టి పెడతారు అంటున్నారు

# ముఖం చాటేసిన నైరుతి రుతు పవనాలు



అనంతపురం, జూలై 1, (న్యూస్ పల్స్)నైరుతి రుతుపవనాలు ముందస్తుగా పలకరించినా తర్వాత ముఖం చాటేశాయి. ఈ విడత కష్టాలు గట్టెక్కినట్లేనని భావిస్తున్న తరుణంలో అన్నదాత ఆశల చుట్టూ మబ్బులు కమ్ముకున్నాయి. ఏటా జూన్ 10 నుంచి 12 మధ్య రుతు పవనాలు ప్రవేశిస్తుండగా ఈసారి 4నే రావడంతో ఖరీఫ్‌పై రైతుల ఆశలు చిగురించాయి. ముందస్తు వేరుశనగ, ఇతర పంటల సాగుకు అనువని భావించారు. దుక్కులు చేసుకొని విత్తనాలు, ఎరువులు సమకూర్చుకున్నారు. ఇంతలో నైరుతి నిరుత్సాహ పరచడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ఇదే పరిస్థితి మరికొద్ది రోజులు కొనసాగితే ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం ఉంది. వరుణుడు కరుణించకపోవడంతో దిగాలు చెందుతున్న రైతును పెట్టుబడి సమ్యస వేధిస్తోంది. బ్యాంకులు సైతం రుణాలు ఇవ్వకుండా తిప్పుకుంటుండడంతో రైతులు అయోమయ స్థితిలో పడ్డారు. వ్యవసాయ శాఖ పథకాల అమలు గురించి ఇంత వరకూ అధికారుల వద్ద ఎలాంటి సమాచారం లేదు. ప్రభుత్వం నుంచి రాయితీపై ఇచ్చే వేరుశనగ విత్తనాలు బహిరంగ మార్కెట్‌లో కన్నా ఎక్కువగా ఉండడంతో రైతులు మొగ్గుచూపలేదు. ఇంత వరకూ ఎరువుల జాడ అసలే లేదు. ఖరీఫ్ సాగుపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. వర్షాలు సమృద్ధిగా కురవాల్సిన సమయం. ప్రతేడాది ఏరువాక పౌర్ణమి సందర్భంగా వ్యవసాయ పనులు చేసుకుంటే కలిసి వస్తుందని అన్నదాతల నమ్మకం. ఈఏడాది అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇంత వరకూ రుతు పవనాల జాడే లేదు. వారం రోజులుగా మేఘాలు అన్నదాతలను ఊరిస్తున్నాయే తప్ప చినుకు పడడం లేదు. ఖరీఫ్ సాగు ఎలా చేపట్టాలనే ఆందోళనలో రైతులు పడ్డారు. గతేడాది ఇప్పటికే 20 శాతం వర్షాలు కురిస్తే పంటలు సాగు చేశారు. ఈఏడాది మృగశిర కార్తె వచ్చినా చినుకు జాడలేక వడగాల్పులకు తట్టుకోలేక పొలాలను సాగు చేసేందుకు అన్నదాతలు భయపడుతున్నారు. వేసవిలో 40 నుంచి 42 డిగ్రీలతో వేడెక్కిన కర్నూలు జిల్లాలో నైరుతి రుతుపవనాలు జూన్ 4న విస్తరించడంతో వాతావరణం ఒక్కసారిగా మారింది. ఉష్ణోగ్రతలు 34 నుంచి 38 డిగ్రీలకు పడిపోయాయి. రాత్రి ఉష్ణోగ్రతలు కూడా బాగా తగ్గుముఖం పట్టాయి. ఉదయం, మధ్యాహ్న సమయాల్లో గాలి తేమశాతం పెరిగింది. విస్తారంగా వర్షాలు నమోదవుతాయని రైతులు ఆశించారు. అందుకు అనుగుణంగా ఆకాశం మేఘావృతం అవుతున్నా చుక్కనీరు కూడా రాలని పరిస్థితి. వర్ష సూచన ఉన్నట్లు వాతావరణ శాస్త్రవేతలు, వాతావరణ బులెటిన్‌లు విడుదల చేస్తున్న ఫలితం శూన్యం. అక్కడక్కడ తేలికపాటి వర్షం, మరికొన్ని ప్రాంతాల్లో తుంపర్లు మినహా చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షం కురవలేదు. విత్తుకు అసలైన సమయం వచ్చినందున రైతులు వర్షం కోసం దిక్కులు చూస్తున్నారు. ఈనెల 22న ఆరుద్ర కార్తె రావడంతో అన్ని రకాల పంటలకు అనువైన సమయమని ప్రకటించారు. జులై ఆఖరు వరకూ పంటలు వేసుకోవచ్చని చెబుతున్నా రుతు పవనాల ప్రభావం చూపకపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. విస్తారంగా వర్షాలు కురవాల్సిన సమయంలో బలమైన గాలులు విస్తుండడంతో కమ్ముకున్న మేఘాలు చెల్లాచెదురవుతున్నాయి. సాధారణ రోజుల్లో గాలివేగం 6 నుంచి 12 కిలోమీటర్లు ఉంటుంది. ఇప్పుడు 12 నుంచి 18 కిలోమీటర్లు నమోదవుతున్నాయి. మరికొన్ని మండలాలు, గ్రామాల్లో 20 నుంచి 30 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తుండడంతో ఏరువాక సాగుకు ఇబ్బందిగా మారింది. జులై, ఆగస్టులో ఉండాల్సిన వాతావరణం జూన్‌లోనే నెలకొని ఉ ండడం గమనించదగ్గ విషయం. జూన్‌లో రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత వర్షాలు రావడం కష్టంగా మారింది.

# చింతకాయల విజయ్ రెడీ అయిపోతున్నారా

విశాఖపట్టణము, జూలై 1, (న్యూస్ పల్స్)విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం పేరు చెప్పగానే మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేరు గుర్తు రావాల్సిందే. ఎన్నో ఏళ్ల నుంచి నర్సిపట్నం నియోజకవర్గానికి అయ్యన్న సేవలు చేస్తున్నారు. టీడీపీలోనే రాజకీయ జీవితం మొదలుపెట్టి, మధ్యలో వేరే నాయకులు మాదిరిగా పార్టీ మారకుండా నిబద్ధతతో టీడీపీలో కష్టపడుతున్నారు. ఆరు సార్లు నర్సీపట్నం నుంచి గెలిచిన అయ్యన్నపాత్రుడు 2019 ఎన్నికల్లో జగన్ వేవ్‌లో ఓటమి పాలైన విషయం తెలిసిందే. తన శిష్యుడు ఉమా శంకర్ గణేష్ చేతిలోనే అయ్యన్నపాత్రుడు ఓడిపోయారు. ఓడిపోయిన దగ్గర నుంచి కూడా నియోజకవర్గంలో పార్టీని నిలబెట్టడానికి చూస్తున్నారు. జగన్ ప్రభుత్వం దెబ్బకు చాలామంది నాయకులు సైడ్ అయిపోయినా సరే అయ్యన్న.. టీడీపీ తరపున పోరాడుతున్నారు. అయితే అయ్యన్న పోరాటానికి ఆయన వారసుడు చింతకాయల విజయ్ మద్ధతుగా కూడా ఎక్కువగానే ఉ ందివిజయ్ సైతం రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉంటున్నారు. తండ్రికి సపోర్ట్‌గా ఉంటూ, పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారు. ఇక వీరి కష్టం వల్లే మున్సిపాలిటీ ఎన్నికల్లో పూర్తిగా జగన్ వేవ్ ఉన్నా సరే, నర్సీపట్నంలో టీడీపీ కొద్దిగా పోటీలో నిలబడగలిగింది. నర్సీపట్నం మున్సిపాలిటీలో మొత్తం 28 వార్డులు ఉంటే వైసీపీ 14 గెలుచుకుంటే, టీడీపీ 12 గెలుచుకుంది, ఇతరులు 2 గెలుచుకున్నారు. అయ్యన్నపాత్రుడు ఫ్యామిలీ వల్లే నర్సీపట్నంలో టీడీపీ ఆ మాత్రం పోటీ ఇవ్వగలిగింది. ఇలా టీడీపీకి 12 వార్డులు రావడంలో విజయ్ కష్టం ఎక్కువగానే ఉంది. విజయ్‌తో పాటు సతీమణి సైతం కౌన్సెలర్లుగా గెలిచారు. వీరిని ఓడించేందుకు స్థానిక ఎమ్మెల్యే ఉమా శంకర్ ఎన్ని ప్రయత్నాలు చేసినా విజయం సాధించారు. ఈ విధంగా టీడీపీలో కష్టపడుతున్న విజయ్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీలోకి దిగడానికి సిద్ధమవుతున్నారు. 2019 ఎన్నికల్లోనే వారసుడుకు టిక్కెట్ ఇప్పించుకోవాలని అయ్యన్నపాత్రుడు చూశారు. కానీ చంద్రబాబు?.ఒక ఫ్యామిలీకి ఒకటే టిక్కెట్ అని చెప్పడంతో అయ్యన్నపాత్రుడు ఒక్కరే పోటీలోకి దిగారు. నర్సీపట్నం ఎమ్మెల్యేగా ఒకరు, అనకాపల్లి ఎంపీగా ఒకరు పోటీ చేయాలనుకున్న చంద్రబాబు ఇష్టపడలేదు. 2019 ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన ఆడారి ఆనంద్ వైసీపీలోకి వెళ్ళిపోయారు. దీంతో అనకాపల్లి పార్లమెంట్ సీటు ఖాళీగానే ఉంది. దీంతో ఈ పరిస్థితుల్లో చంద్రబాబు తమ ఫ్యామిలీకి రెండు సీట్లు ఎందుకు ఇవ్వరన్న ధీమా అయ్యన్నపాత్రుడులో ఉంది. వచ్చే ఎన్నికల్లో రెండు టిక్కెట్లకు ఛాన్స్ లేకపోతే అయ్యన్నపాత్రుడు రాజకీయాల నుంచి తప్పుకుని విజయ్‌కు కూడా టిక్కెట్ దక్కించుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. మరి అయ్యన్న పట్టు నిలుపుకుంటారా ? లేదా బాబు చెప్పినట్టే వింటారా ? అన్నది కాలమే నిర్ణయించాలి.

# 3 నెలల్లో 16 వేల కోట్ల అప్పులు

హైదరాబాద్, జూలై 1, (న్యూస్ పల్స్)ఈ ఒక్క నెలలోనే రాష్ట్ర సర్కార్? దాదాపు రూ. పది వేల కోట్ల దాకా అప్పులు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం 3 నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం రూ. 16 వేల కోట్ల అప్పులు చేసింది. వాస్తవానికి ఆర్బీఐ ఈ క్వార్టర్ ఇయర్?కు రిలీజ్? చేసిన ప్లాన్? ప్రకారం రూ. 8 వేల కోట్లే అప్పు తీసుకోవాలి. కానీ అంతకంటే డబుల్? స్థాయిలో ప్రభుత్వం తీసుకుంది. మే నెల వరకు తీసుకున్న ఆర్బీఐ, ఇతర అప్పులు రూ. 6 వేల కోట్లు ఉంటే.. ఈ నెలలో తీసుకున్న అప్పుతో కలిపి అది దాదాపు రూ. 16 వేల కోట్లకు చేరింది. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం తీసుకోవాల్సిన లోన్లలో 32 శాతం ఇప్పటికే తీసుకుంఈ నెల ఒకటో తారీఖున వెయ్యి కోట్లతో మొదలై ఇప్పటిదాకా రూ. 8,500 కోట్ల లోన్లను బాండ్లు, సెక్యూరిటీల వేలం ద్వారా ఆర్?బీఐ నుంచి పొందింది. ఫస్ట్ ?టైమ్? ఈసారి ప్రతివారం ఆర్బీఐ ఆక్షన్?లో తెలంగాణ పాల్గొంది. ఇంకా ఇతర మార్గాలైన ఓవర్? డ్రాఫ్ట్? (ఓడీ)?, వేస్ అండ్? మీన్స్? (డబ్ల్యూఎంఎస్?) కింద కూడా ఆర్?బీఐ నుంచి మరో వెయ్యి కోట్లకు పైగా తీసుకుంది. గడిచిన రెండు నెలల్లో తీసుకున్న దానికంటే రెట్టింపు స్థాయిలో ఈ ఒక్క నెలలోనే సర్కారు అప్పులు చేసింది. సాధారణ టైంలో ఒక నెలలో ఎంత ఆదాయమైతే వస్తుందో అంతకంటే ఎక్కువగా ఈ జూన్?లో సర్కార్? లోన్లు తీసుకుంది. తీసుకున్న అప్పుల నుంచి ఉద్యోగుల జీతభత్యాలకు, రైతుబంధుకు, ఆసరా పెన్షన్లకు, ఆఖరికి సెక్రటేరియేట్ నిర్మాణానికి కూడా చెల్లించింది. లాక్?డౌన్? సాకుతో మరిన్ని అప్పులు చేసేందుకు రెడీ అవుతోంది. అప్పు చేయకుంటే సంక్షేమం ఆగిపోతదన్న పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. తీసుకుంటున్నామని పదే పదే చెప్తున్న ప్రభుత్వం.. ఈ నెలలో తీసుకున్న అప్పులన్నింటినీ స్కీంకే ఖర్చు చేసింది. తీసుకున్న దాంట్లో దాదాపు రూ. 6 వేల కోట్లు రైతుబంధుకు ఇచ్చింది. జూన్? కంటే ముందే ఇవ్వాల్సిన రైతుబంధు పెట్టుబడి సాయాన్ని ఈ నెల 15కు మార్చడం కూడా అందులో భాగమే. ఆర్బీఐ నుంచి ఈ నెల 8న తీసుకున్న రూ. 2,500 కోట్లు, 15న తీసుకున్న రూ. 3వేల కోట్లు, 22న తీసుకున్న వెయ్యి కోట్లను రాష్ట్ర అకౌంట్?లో నుంచి డిపార్ట్?మెంట్ కు, అక్కడి నుంచి రైతుల బ్యాంకు అకౌంట్లకు ఫేజ్ ల వారీగా పంపించింది. అంతకంటే ముందు ఈ నెల 1న తీసుకున్న వెయ్యి కోట్ల అప్పును ఉద్యోగుల జీతాలకు, ఈ నెల 29న తీసుకున్న ఇంకో రూ. వెయ్యి కోట్ల లోన్? నుంచి ఆసరా పెన్షన్లకు చెల్లించింది.

# ప్రకాశంలో పడకేసిన వ్యవసాయం

ఒంగోలు, జూలై 1, (న్యూస్ పల్స్)తొలకరి ప్రారంభమై ఏరువాక వచ్చింది. అయినప్పటికీ ఇంత వరకూ చినుకు జాడేలేదు. వర్షం పడిఉంటే ఈ పాటికే రైతులు బెట్ట దుక్కులను దున్ని సాగుకు సిద్ధం చేసేవారు. వర్షం పడని కారణంగా రైతులు నేటికీ దుక్కుల దున్నకాలు ప్రారంభించలేదు. దుక్కులు దున్నేందుకు అవరసమైన వాన కోసం రైతులు ఆకాశం వైపు ఆశతో ఎదురు చూస్తున్నారు. గత పక్షం రోజులుగా ఆకాశంలో మబ్బులు పడుతున్నాయి. అయితే కొద్దిపాటి జల్లులకే వానకే పరిమితం అవుతుంది. చిరుజల్లుతో ఎలాంటి ప్రయోజనం లేక రోజురోజుకు వానపై రైతులకు ఆశలు సన్నగిల్లుతున్నవి. ఖరీఫ్ సాగుకు ముందస్తుగా తొలకరి వానలతో రైతులతో భూమిని దున్ని సిద్ధం చేస్తారు. అననుకూల వాతావరణం కారణంగా ఎడ్లు, అరకలు, ట్రాక్టర్లు చావిడిలకే పరిమితమయ్యాయి. వాతావరణం ఇంకొద్దిరోజులు ఇలానే కొనసాగితే ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకమే. ఇంకొల్లు పరిసర ప్రాంతాలలో గత ఎనిమిది నెలలుగా వర్షం పడిన జాడ లేదు. గత రబీకి ముందు అక్టోబరులో వర్షం పడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ కనీసం ఒక మోస్తరు వాన కూడ కురవ లేదు. అప్పుడు ఆకాశం మబ్బులు కమ్మి చిరుజల్లులు పడుతున్నాయి. అవి ఎందుకు సరిపోవడం లేదు. వర్షాభావం కారణంగా పశువులు, జీవాలకు గ్రాసం దొరక్క అల్లాడుతున్నాయి. ఈ ఎడాదైనా సకాలంలో వర్షం పడి వాగులు వంకలు,గట్లు కొంచమైన పచ్చబడితే పశువులకు గ్రాసం దొరుకుతుందని పశుపోషకులు ఆశతో ఎదురు చూస్తున్నారు.

# మార్కెట్లో మండుతున్న కూరగాయాలు



నెల్లూరు, జూలై 1, (న్యూస్ పల్స్)కరోనాతో కూరల ధరలపై ప్రభావం పడింది. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకీ పెరుగుతూనే ఉన్నాయి. పప్పు, ఉప్పులే కాదు. కాయగూరలు కూడా సామాన్యులకు భారంగా మారుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక శాఖే ఈ విషయాన్ని ధృవీకరించింది. నిత్యావసర వస్తువుల ధరలను గత ఏడాదితో పోలుస్తూ ఆ శాఖ అధికారులు ఒక నివేదికను రూపొందించి కొద్ది రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వానికి అందచేశారు. గత ఏడాది మే తో పోలిస్తే ఈ ఏడాది మే నెలలో దాదాపుగా అన్ని రకాల వస్తువుల. కూరగాయల ధరలు పెరిగాయని వీరు ప్రభుత్వానికి నివేదించారు. జూన్‌లో కూడా ధరల పెరుగుదల యధావిధిగా కొనసాగింది. అధికారులు వివరాలు సేకరించిన 30 సరుకుల్లో 26 సరుకుల ధరలు పెరిగాయని నివేదికలో అధికారులు పేర్కొన్నారు. ఇతర వస్తువులతో పోలిస్తే టమాటా ఏకంగా 167 శాతం పెరిగిందని అధికారులు పేర్కొన్నారు. జూన్ నెలలో కూడా కిలో 80 నుండి 50 రూపాయల వరకు ధర పలికిన విషయాన్ని అధికారులు ప్రస్తావించారు. దీరతో సాధారణ, మధ్య తరగతి ప్రజలు దాదాపుగా టమోటావైపు కన్నెత్తి కూడా చూడడంలేదు. వంకాయలు కూడా గత ఏడాది మే కన్నా దాదాపు 26 శాతం పెరిగిరది. బెరడకాయిల ధర 11 శాతం, అరటి మూడు శాతం, బంగాళాదురప ఒక శాతం చొప్పున పెరగడంతో వంట చేసుకునేరదుకే సామాన్యులు భయపడాల్సిన పరిస్థితి నెలకొరది. ఇక ఇతర నిత్యావసరాలను పరిశీలిస్తే పిక్కతో కూడిన చిరతపండు 24.13 శాతం, కందిపప్పు 25.49 శాతం, జొన్నలు 22.71 శాతం, మినపప్పు 14 శాతం పెరిగిపోయాయి. చక్కెర ఎనిమిది శాతం, మిర్చి పొడి ఏడు శాతం పెరిగాయి. బియ్యం, నూనెలు, చివరకు ఉప్పు ధరలు కూడా గత ఏడాదితో పోలిస్తే పెరిగాయని అధికారులు నివేదికలో పేర్కొన్నారు. రెరడో రకం బియ్యం గత ఏడాదికన్నా మూడుశాతం పెరగ్గా, గోధుమ 5.38 శాతం, రాగులు 7.70 శాతం పెరగ్గా, నూనెల్లో వేరుశెనగ 7.45 శాతం, సన్‌ఫ్లవర్ అయిల్ ఐదు శాతం పెరిగాయి. స్ఫటిక ఉప్పు ధర రెరడు శాతం పెరగ్గా, అయోడైజ్‌డ్ ఉప్పు ధర ఐదు శాతం పెరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే తగ్గినట్లు గుర్తిరచారు. రాగులు, వనస్పతి ధరలు స్వల్పంగా తగ్గగా, పిక్కలేని చిరతపండు 20 శాతం, పామ్ ఆయిల్ ధర పది శాతం తగ్గినట్లు అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ధరలను అదుపులోకి తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఏం చర్యలు తీసుకుంటుందో చూడాల్సిఉంది. వర్షాలు పడితే కూరగాయల ధరలు తగ్గే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## 25 వేల గృహాల నిర్మాణం ప్రారంభమే లక్ష్యం

అనంతపురం అనంతపురం జిల్లా వ్యాప్తంగా 25 వేల గృహాల నిర్మాణం పనులు లబ్ధిదారు లు చేపట్టే విధంగా లక్ష్యం వుంచుకు న్నట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొ న్నారు. అనంతపురం జిల్లా రాయ దుర్గం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న అగ్రికల్చర్ ల్యాబ్, రాయదుర్గం మండలం ఉడేగోళం గ్రామంలో నిర్మిస్తున్న రైతు భరోసా కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు గృహాలను నిర్మించుకునే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జూలై 4వ తేదీ లోపు జిల్లావ్యాప్తంగా 25 వేల గృహాలు నిర్మాణం ప్రారంభం అయ్యే విధంగా లక్ష్యం పెట్టుకున్నట్లు తెలి పారు. జగనన్న కాలనీలో లబ్ధిదారుల గృహాలు నిర్మించుకునేందుకు అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు. జగన్ ఇప్పటికే జగనన్న కాలనీల్లో బోర్లు, విద్యుత్ సౌకర్యం, నీటి ట్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. లబ్ధిదారులు ఏడాదిలోపు గృహ నిర్మాణం పూర్తి చేసుకుని ఆయా కాలనీల్లో స్థిరపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 30 లక్షల మంది పేదలకు ఇంటి స్థలాలు పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కేవలం స్థలం కేటాయించడమే కాదు లబ్ధిదారులు గృహాలు నిర్మించుకొని సుఖసంతోషాలతో అందులో జీవించాలని ప్రభుత్వ కోరిక అని తెలిపారు. ఇంటి నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ దగ్గర నుంచి గృహ ప్రవేశం చేసేంతవరకు లబ్ధిదారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

# ఏడాది ముందుగానే 175 మంది...పేర్లు

విజయవాడ, జూలై 1, (న్యూస్ పల్స్)లుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఈసారి క్విక్ డెసిషన్ తీసుకోపోతున్నారు. ఆయన ఎన్నికలకు ఏడాది ముందు నుంచే నేతలను సమాయత్తం చేయాలని నిర్ణయించారు. అభ్యర్థులను ఏడాది ముందుగానే ప్రకటించేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. అన్ని నియోజకవర్గాలకు ఒక్కే సారి అభ్యర్థులను ప్రకటించాలని చంద్రబాబు సిద్ధమయ్యారని తెలుస్తోంది.చంద్రబాబు నాయుడు ఎప్పుడు అన్నీ లెక్కలు వేసుకుని మరీ అభ్యర్థులు ప్రకటిస్తారు. అయితే ఈసారి అన్ని లెక్కలను పక్కన పెట్టి ఏడాది ముందుగానే అభ్యర్థులను ఖరారు చేయాలన్న ఉద్దేశ్యంలో చంద్రబాబు ఉన్నారు. ఈ మేరకు ఆయన ఇటీవల సీనియర్ నేతలతో మాట్లాడినప్పుడు తన మనసులో మాటను బయటపెట్టినట్లు తెలుస్తోంది. ముందుగానే అభ్యర్థులను ప్రకటించడం వల్ల అడ్వాంటేజీ ఉంటుందని చంద్రబాబు భావిస్తున్నారుఆంధ్రప్రదేశ్ లోని 175 నియోజకవర్గాలకు ఏడాది ముందు అభ్యర్థులను ప్రకటించాలని డిసైడ్ అయ్యారు. దాదాపు వందకు పైగా నియోజకవర్గాల్లో పాత నేతలే మళ్లీ అభ్యర్థులవుతారు. కొత్త నేతలకు అవకాశం ఇచ్చి చేతులు కాల్చుకోవడం ఎందుకన్నది చంద్రబాబు ఆలోచన. ఈ ప్రయోగం ఈ ఎన్నికల్లో చేయకూడదని, కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం కొత్తవారికి అవకాశం ఇవ్వాలన్నది చంద్రబాబు ఆలోచనగా ఉంది.ఇప్పటికే కొందరు ముఖ్యమైన నేతలకు ఫోన్లు చేసి అభ్యర్థిగా ఇప్పటి నుంచే ప్రచారం చేసుకోవచ్చని కూడా చంద్రబాబు కొందరు నేతలకు సూచించినట్లు చెబుతున్నారు. ఇటీవల తిరుపతి ఉప ఎన్నిక సందర్భంగా చంద్రబాబు అందరికంటే ముందు అభ్యర్థిని ప్రకటించారు. పాత సంప్రదాయానికి ఈసారి చెక్ పెట్టి ఒకేసారి అందరు అభ్యర్థులను ఏడాది ముందుగానే ప్రకటించి 2024 ఎన్నికల్లో విజయం సాధించాలన్న లక్ష్యంతో చంద్రబాబు ఉన్నారు. మరి అది సాధ్యమవుతుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.గ్లాసు చాలు... కమలం వద్దుతెలుగుదేశం స్ట్రాటజీ మెల్లగా మారుతోందిట. ఏపీ రాజకీయాలో తన రూట్ ఏంటో ఆ పార్టీకి మెల్లగా అర్ధమవుతోంది అంటున్నారు. మోడీ, అమిత్ షా ఉన్న బీజేపీలో ఎటూ టీడీపీకి ఆహ్వానాలు ఉండవు, అవమానాలు తప్ప. ఇక బీజేపీ మీద దేశంలోనే కాదు, ఏపీలోనూ పీక బండెడు కోపాలు ఉన్న తరువాత పొత్తు పెట్టుకుంటే తామూ మునిగిపోవడం ఖాయమన్న ఆలోచనలు ఎవరో పసుపు పార్టీ పెద్దలకు కలుగుతున్నాయట. అందుకే జనసేనాని పవన్ కల్యాణ్ చేరదీసేందుకు రెడీ అవుతోందిట.ఏపీలో ప్రత్యేక హోదా, విభజన హామిల సాధన విషయంలో భారీ ఉద్యమాన్ని చేపడతామని ఆంధ్రా మేధావుల సంఘం ప్రెసిడెంట్ చలసాని శ్రీనివాస్ తాజాగా చెబుతున్నారు. జగన్ కి రెండేళ్ళు మాత్రమే టైమ్ ఇచ్చామని ఆయన అంటున్నారు. కేంద్రాన్ని వైసీపీ నేతలు అసలు నిలదీయలేకపోతున్నారు అంటూ ఆయన మండిపడుతున్నారు. మొత్తానికి మొత్తం వైసీపీ ఎంపీలు మోడీ ఇంటి ముందు ధర్నా చేయాలని కూడా పిలుపు ఇచ్చారు. ఇక మలి విడత హోదా ఉద్యమం ఏపీలో తీవ్రంగా ఉంటుందని కూడా హెచ్చరిస్తున్నారు. విపక్షాలు కూడా తమ పోరాటానికి కలసి రావాలని కోరుతున్నారు.అప్పట్లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నారు. చలసాని సహా వామపక్షాలు, కాంగ్రెస్ నేతలు అంతా హోదా విషయంలో ఆందోళన చేపట్టారు. ఇపుడు జగన్ సీఎం. మళ్ళీ హోదా ఉద్యమం అంటున్నారు. నాడు హోదా ఉద్యమ ఫలితాలను వైసీపీ అందుకుంది. ఇపుడు టీడీపీ రెడీగా ఉందా. అంటే అవును అన్న మాట వినిపిస్తోంది. జగన్ జాబ్ క్యాలండర్ ఎవరికి కావాలి. హోదా వస్తే లక్షల ఉద్యోగాలు వస్తాయి అంటూ అపుడే సమర నినాదాన్ని టీడీపీ వినిపిస్తోంది. కేంద్రం నుంచి రావాల్సింది ఎందుకు తెచ్చుకోరు అంటున్నారు చలసాని, తాము ముందుండి మోడీ మీద పోరు సలుపుతామని, ప్రజలంతా తమ వైపేనని కూడా ఆయన అంటున్నారు.ఇక చలసాని లాంటి వారు రంగంలోకి దిగడం వెనక కూడా వ్యూహాలు ఉన్నాయా అంటే ఆలోచించాల్సిందే అన్న జవాబు వస్తుంది. ఏపీలో బీజేపీకి ఇప్పటికీ ఓటు బ్యాంక్ సరైనది లేదు. పైగా దేశంలో మోడీ క్రేజ్ తగ్గిపోతోంది. దాంతో బీజేపీ తో జట్టు కట్టిన పవన్ కల్యాణ్ ని తమ వైపు తిప్పుకుంటే చాలు ఏపీలో వైసీపీని, బీజేపీని కూడా బదనాం చేయవచ్చు అన్న పక్కా ప్లాన్ ఏదో పసుపు పార్టీ దగ్గర ఉందని అంటున్నారు. తమ చేతికి మట్టి అంటకుండా ప్రజా సంఘాలు, హోదా సాధన సమితి వారు ఉద్యమిస్తే వాటి ఫలాలు తాము పొందవచ్చు అన్నదే ఆలోచనట. నాడు మోడీని ఒక్క మాట అనకుండా జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసేవారు, ఇపుడు కూడా జగన్ ని టార్గెట్ చేస్తూ టీడీపీ రంగంలోకి వస్తుంది, హోదా మీద పోరాడుతుంది అంటున్నారు. ఇక బీజేపీని బ్యాడ్ చేస్తూ పవన్ కల్యాణ్ ని చేరదీస్తే రానున్న రోజుల్లో ఏపీలో రాజకీయం తమకు అనుకూలం అవుతుందన్నదే చంద్రబాబు మాస్టర్ ప్లాన్ అంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## జిక్సన్ సిలిండర్ల కంపెనీకి శంకుస్థాపన

పుంగనూరు చిత్తూరు జిల్లా పుంగనూరు నేతిగుట్లపల్లి రోడ్డు సమీపంలో జిక్షన్ కంపెనీ నిర్మాణ పనులకు శంకుస్థాపనజరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, లోకసభ ప్యానల్ స్పీకర్ ,రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి పాల్గొన్నారు. దాదాపు 57 కోట్లతో నిర్మించనున్న జిక్సిన్ సిలిండర్ ల పరిశ్రమలో 900 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించనున్నారు. సంవత్సరానికి 7.2 లక్షల ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ లు,125 ఎం. డబ్ల్యు, హెచ్. ఆర్ లిథియం అయాన్ బ్యాటరీల తయారీ అవుతాయి. మంత్రి మాట్లాడుతూ పుంగనూరు ప్రజలకు రిజర్వాయల్ ద్వార త్వరలోనే ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తాం. ఎపిఐఎస్ఇ ఇన్డర్ స్ట్రియల్ ద్వార 100 ఎకరాలలో ఇంకా మొదలగు పరిశ్రమలు రానున్నాయి. రైతులు భూములు అమ్మకోవద్దండి రానున్న రోజుల్లో మీ భూమికి మంచి ధరలు వస్తాయని అన్నారు.

## దేవరపాలెంలో జగనన్న కాలనీలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరుజూలై 1, (న్యూస్ పల్స్) నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ పరిధిలోని దేవరపాలెం గ్రామంలో వై.ఎస్.ఆర్. జగనన్న కాలనీ ఇళ్లకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశచరిత్రలోనే ఏ ప్రభుత్వం చేయనటువంటి అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారంచుట్టి, కొన్ని లక్షల ఇళ్లకు శంకుస్థాపనలు చేయడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. అన్ని వసతులతో ఒక అత్యాధునిక గ్రామం ఏవిధంగా ఉంటుందో అదేవిధంగా ఈ జగనన్న కాలనీ కూడా అలాగే ఉంటుందన్నారు. ఈ జగనన్న కాలనీలు చరిత్రలో సువర్ణాక్షరాలతో మిగిలిపోతాయి అని అభిప్రాయపడ్డారు. జగనన్న కాలనీల పథకం భవిష్యత్తులో దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ., ఎమ్.పి.డి.ఓ., ఎమ్.ఆర్.ఓ., శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ఛైర్మెన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, దేవరపాలెం సర్పంచ్ వేమిరెడ్డి అశోక్ రెడ్డి, ఉపసర్పంచ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి మరియు వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికి ఇంటి నిర్మాణానికి లే అవుట్ నందు పునాది పూజ

### మొక్కలు నాటిన సర్పంచ్ వీరేష్, విఆర్వో పులిషేకర్...

కౌతాళం జూలై 1, (న్యూస్ పల్స్)కౌతాళం మండల పరిధిలోని కుంబళనూరు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెదలందరికి ఇళ్ల నిర్మాణానికై,ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు లే అవుట్ నందు సర్పంచ్ వీరేష్, వీఆర్వో పులిషేకర్, ఈరన్న గౌడ గ్రామ నాయకులు ఆధ్వర్యంలో గురువారం పునాది పూజ చేసి పనులు ప్రారంభించారు. తదుపరి కార్యక్రమంలో విఆర్వో పులిషేకర్, మరియు సర్పంచ్ వీరేష్ ముక్కలను నాటారు.అర్హులైన పెదలందరికి లబ్ది పొందుతారని మహేష్ తెలిపారు. గ్రామ సమస్యలు ఉంటే మా దృష్టి కి తీసుకుని వస్తే అధికారులకు ,ఎమ్మెల్యే సహకారంతో పరిష్కారిస్తానని హామిఇచ్చారు. ఇందులో భాగంగా లక్ష్మీనారాయణ నాయక్ విలేజ్ అగ్రికల్చర్, ఇస్మానేయలు డ్వైరై విలేజ్ సర్వేయర్, వెంకటేశ్వరాంభ భాయ్ మహిళ పోలీసు,పులిషేకర్ విఆర్వో, విరుపాక్షి విఓఏ, అనుమేష్ ఉపసర్పంచ్, వాలేంటీర్ల, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు...

## కొవిషీల్డ్ వేసుకున్న వాళ్లు రావచ్చు.. 7 ఈయూ దేశాల గ్రీన్‌సిగ్నల్

న్యూఢిల్లీ: కొవిషీల్డ్ వ్యాక్సిన్ వేసుకున్న వాళ్ల ప్రయాణాల విషయంలో నెలకొన్న వివాదానికి తెరదించే ప్రయత్నం చేశాయి ఏడు యురోపియన్ యూనియన్ దేశాలు. ఆస్ట్రియా, జర్మనీ, స్లోవేనియా, గ్రీస్, ఐస్‌లాండ్, ఐర్లాండ్, స్పెయిన్ దేశాలు సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా తయారు చేసిన కొవిషీల్డ్‌కు




గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. అటు స్విట్జర్లాండ్ కూడా కొవిషీల్డ్ వేసుకున్న ప్రయాణికులను అనుమతించాలని నిర్ణయించింది. యురోపియన్ మెడిసిన్స్ ఏజెన్సీ ఇప్పటి వరకూ ఫైజర్, మోడెర్నా, ఆస్ట్రాజెనెకాకు చెందిన వ్యాక్స్‌జెర్వ్రియా, జాన్సన్ అండ్ జాన్సన్‌కు చెందిన జాన్సెన్ వ్యాక్సిన్‌లకు మాత్రమే అనుమతి ఇచ్చింది. అంటే ఈ నాలుగు రకాల వ్యాక్సిన్లు వేసుకున్న వాళ్లకు మాత్రమే ఈయూలోకి వచ్చే అవకాశం ఉంటుంది.

## ప్రత్యేక హోదా రాజకీయ ఆయుధం

కడప, జూలై 1, (న్యూస్ పల్స్)రాజకీయాల్లో సమస్యలు అలాగే ఉండాలి. అవి పరిష్కారం అయితే నాయకులకు కానీ పార్టీలకు కానీ పెద్ద పని ఉండదు. రామాలయం ఇష్యూ మీద ఒక పార్టీ చాన్నాళ్ళు రాజకీయాలు నడిపింది. అలాగే ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం అన్నది ఉమ్మడి ఏపీలో నాలుగు దశాబ్దాలుగా నలిగి ఎందరికో రాజకీయ ఉపాధిని కల్పించింది. విభజన తరువాత ఏపీకి ప్రత్యేక హోదా ఒక రాజకీయ ఆయుధంగా మారుతోంది. ఈ నినాదంతో 2014 ఎన్నికల్లో టీడీపీ బీజేపీ కూటమి గెలిస్తే దాన్ని రివర్స్ చేస్తూ 2019 ఎన్నికల్లో వైసీపీ బంపర్ విక్టరీని కొట్టింది. ఇపుడు మరో మారు ప్రత్యేక హోదా అన్నది వైసీపీకి అక్కరకు వస్తోందా అన్న చర్చ అయితే ఉంది.ఈ ప్రత్యేక హోదా అన్నది ఎలాంటిది అంటే తెలియని సెంటిమెంట్ ని ఏదో రగిలిస్తూ ఉంటుంది. దీనిని జనాలు మరచిపోయారు అని అనుకుంటారు కానీ సైలెంట్ ఓటింగ్ చేసే అతి పెద్ద రాజకీయ దినుసుగా ఇప్పటికీ దీనికి విలువ ఉంది. అంటే ఎన్ని సార్లు వాడినా వాడని రాజకీయ సరకు అన్న మాట. ఇపుడు దీన్ని మళ్ళీ వైసీపీ బయటకు తీస్తోందిట. దీన్ని అడ్డం పెట్టుకుని అటు ఏపీలో బీజేపీ కూటమి ఎదగకుండా చేయడంతో పాటు, చంద్రబాబు బీజేపీ గూటికి చేరకుండా అడ్డుకోవాలన్నది వైసీపీ తాజా ఎత్తుగడట. అదే సమయంలో హోదా మీద పేటెంట్ హక్కులు అన్నీ తనవేనని గట్టిగా చెప్పుకోవడం కూడా వైసీపీకి అవసరంగా ఉంది.ప్రత్యేక హోదా విషయంలో కేంద్రం ఉలకడం లేదు, పలకడం లేదు అంటూ జగన్ కి అత్యంత సన్నిహితుడు, ఆయన జిల్లాకే చెందిన కీలక నేత శ్రీకాంత్ రెడ్డి బలమైన గళమే ఎత్తారు. కేంద్రానికి ఈ రెండేళ్లలోనూ ఎన్నో సార్లు విన్నవించుకున్నా అసలు పట్టించుకోలేదని కూడా ఆయన గుస్సా అయ్యారు. ఏపీకి సంజీవిని లాంటి హోదా విషయంలో తమ పోరాటం ఎక్కడా ఆగలేదని శ్రీకాంత్ రెడ్డి అంటున్నారు. అంటే వైసీపీకి ప్రత్యేక హోదా ఎంత ముఖ్యమో ఆయన చెప్పారన్న మాట. ఇక చంద్రబాబు ప్రత్యేక హోదా విషయంలో కేంద్రాన్ని గత రెండేళ్లలో ఒక్కసారి కూడా అడగలేదని శ్రీకాంత్ రెడ్డి గుర్తు చేస్తున్నారు. బాబుకు మోడీ అంటే భయమని కూడా ఆయన సెటైర్లు వేశారు.ప్రత్యేక హోదా అన్నది తమ అజెండాలో అగ్రభాగంలో ఎప్పటికీ ఉంటుందని శ్రీకాంత్ రెడ్డి అంటున్నారు. ఎవరి వదిలేసినా తాము మాత్రం దీన్ని సాధించేవరకూ అడుగుతూనే ఉంటామని ఆయన అంటున్నారు. మరి బీజేపీ ఇది ముగిసిన అధ్యాయమని అంటోంది. ఏపీ బీజేపీ నాయకులు అయితే ఈ మాటను అసలు పలకడానికే సిద్ధంగా లేరు. మరో వైపు బీజేపీకి మద్దతు ఇస్తున్న పవన్ కళ్యాణ్ కూడా హోదా డిమాండ్ ని పక్కన పెట్టారు. టీడీపీ తరఫున అపుడపుడు ఎంపీలు మాట్లాడుతున్నా చంద్రబాబు మాత్రం అధినాయకుని హోదాలో ఇప్పటిదాకా ఈ మాట అనలేదు. దాంతో ప్రత్యేక హోదా అని మళ్లీ వైసీపీ గర్జిస్తే మాత్రం ఆ పార్టీకే దీని మీద అన్ని హక్కులూ కచ్చితంగా ఉంటాయని అంటున్నారు. సరే ప్రత్యేక హోదా గురించి వైసీపీ అడుగుతోంది దాన్ని ఎవరూ కాదనడంలేదు కానీ మోడీ నుంచి దాన్ని తీసుకురాలేకపోయారు అన్న అసంతృప్తి అయితే ఆంధ్రా జనాలలో ఉంది. మరి 2024 వరకూ ప్రత్యేక హోదా తెస్తామని చెబుతూ మళ్ళీ ఎన్నికలకు వెళ్తే వైసీపీకి ప్రజలు మద్దతు ఇస్తారా, మునుపటిలా ఈ ఆయుధం ఇంకా పదునుగానే ఉంటుందా. చూడాలి మరి.

## మెగా గ్రౌండింగ్ మేళ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ శేఖర్ బాబు

నెల్లూరు జూలై 1, (న్యూస్ పల్స్) జిల్లాలోని జగనన్న కాలనీల్లో మెగా గ్రౌండింగ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. గురువారం నెల్లూరు నగరం వెంకటేశ్వరపురంలోని జగనన్న కాలనీని సందర్శించారు. అక్కడ లబ్ధిదారులు లే అవుట్లో చేసుకుంటున్న శంకుస్థాపనలను పరిశీలించారు. లబ్ధిదారులు కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున లే అవుట్ వద్ద కు తరలి వచ్చి తమ తమ ఇళ్లకు శంకుస్థాపన చేసుకునే పనుల్లో నిమగ్నం కావడం చెప్పుకోదగ్గ విశేషం. అందరి కళ్ళల్లో సొంతింటి కల నెరవేరుతోందన్న ధీమా స్పష్టంగా కనిపించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ప్రభుత్వం మంజూరు చేసిన 54 వేల ఇళ్ల నిర్మాణం పనులు జులై 1, 3, 4 తేదీల్లో లక్ష్యం మేరకు ఎట్టిపరిస్థితిలోనైనా మొదలుపెట్టాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు కావలసిన ఇసుక, సిమెంట్, స్టీల్ తదితర సామాగ్రిని సమకూర్చి ఇళ్ల నిర్మాణం ముమ్మరంగా చేపట్టేలా గా చొరవ చూపాలన్నారు. అనంతరంగృహ నిర్మాణ సంయుక్త కలెక్టర్ విదేహ్ ఖరే లబ్ధిదారులు వర్ధి పద్మావతి, వెంకటేశ్వర్లుకు చెందిన ఇంటి శంకుస్థాపనలో పాల్గొని నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. అలాగే మునిసిపల్ కమిషనర్ దినేష్ కుమార్ లబ్ధిదారులు బి. బి. జాన్, ముక్తియార్ కు చెందిన ఇంటి నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ విదేహ్ ఖరే మాట్లాడుతూ జిల్లాలో జూలై ఒకటో తేదీ ఒక్క రోజే 10 వేలకు పైగా ఇళ్ల నిర్మాణం పనులు గురువారం ఉదయం 7-30గంటల నుండి ప్రారంభమయ్యాయన్నారు. లబ్ధిదారులను వారికి మంజూరు అయిన స్థలం వద్దకు తీసుకువచ్చి వాలంటీర్ ద్వారా జియో కోఆర్డినేట్ లు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇళ్ళ నిర్మాణం పై పూర్తిస్థాయిలో లబ్దిదారులకు అవగాహన కల్పించామని చెప్పారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు ఉచితంగా ఇసుకను లేఅవుట్ వద్దకే రవాణా చేసి అందించడం జరుగుతుందన్నారు. అలాగే సిమెంటు, స్టీలు రాయితీతో సరఫరా చేయడం జరుగుతోందన్నారు.జగనన్న కాలనీ లో ప్రతి ఒక ఇంటికి మంచినీటి సదుపాయం, విద్యుత్తు సౌకర్యంతో పాటు కాలనీల్లో సీసీ రోడ్లు, భూగర్భ మురుగునీటి వ్యవస్థ , ఫైబర్ నెట్ తదితర మౌలిక సదుపాయాలు అన్నీ కల్పించడం జరుగుతుందన్నారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం 1 .80 లక్షల రూపాయలు మంజూరు చేయడమే కాకుండా మిగిలిన సదుపాయాలతో కలిపి ప్రభుత్వం దాదాపు 6 లక్షల రూపాయల విలువైన ఆస్తి లబ్దిదారులకు సమకూరుతోందన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ నెల్లూరు నగరం , రూరల్ కలిపి 16500 గృహాలు మంజూరయ్యాయని అందులో నగరానికి సంబంధించి 8 248 ఇళ్లకుగాను 1200 గృహాలు నిర్మాణ పనులు గురువారం మొదలవుతున్నాయన్నారు. మిగిలినవి ఈ నెల 3 4 తేదీల్లో మొదలు పెడతామన్నారు. ఈ స్థలం జాతీయ రహదారికి పక్కన ఉన్నందున చాలా విలువైనదని చెప్పారు. లబ్ధిదారులు వారి చిరకాల వాంఛ అయిన సొంత ఇంటి కలను సాకారం చేసుకోవాలన్నారు. 4 దశల్లో లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం పైకాన్ని ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఉగాది నాటి కల్లా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల అభిప్రాయం. 1. భగత్సింగ్ కాలనీకి చెందిన వర్ధి పద్మావతి మాట్లాడుతూ తాము పేదవారమని, తన భర్త వెంకటేశ్వర్లు తో కలసి వంట పనికి వెళ్తుంటామని , బాడుగ ఇంట్లో ఉన్నామని , నెలకు 1500 రూపాయలు చెల్లిస్తున్నామని, తమకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, అమ్మ ఒడి పథకం ప్రయోజనం పొందుతున్నామని, నెలకు దాదాపు పదివేల రూపాయలు ఆదాయం మాత్రం వస్తోందని, ఇంటి బాడుగ కట్టుకోలేక నానా బాధలు పడుతున్నామని చెప్పారు. జగనన్న తమ వంటి పేద వారిని గుర్తించి ఇల్లు మంజూరు చేయడం చాలా ఆనందంగా వుందని, అందుకు ముఖ్యమంత్రి జగనన్నకు మా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

2. జాకీర్ హుస్సేన్ నగర్ న్యూ కాలనీకి చెందిన స్రవంతి మాట్లాడుతూ తాము పేదవారమని, బాడుగ ఇంట్లో నెలకు అద్దె 2300 రూపాయలు చెల్లిస్తున్నామని, ఇద్దరూ చిన్నపిల్లలు ఉన్నారని , తన భర్త నాగార్జున ఆటో డ్రైవర్ అని, వాహన మిత్ర ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి అందిందన్నారు. నెలకు పదివేల రూపాయల ఆదాయం వస్తుందని, జగనన్న తమకు ఇల్లు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఇంటి బాడుగ ఆకట్టుకోలేక చాలా ఇబ్బంది పడేవారమని, గతంలో ఎవరూ పట్టించుకోలేదని, మాకంటూ ఒక సొంత ఇల్లుకష్టపడి కట్టుకుంటా మన్నారు.ఇల్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగనన్నకు వారు కృతజ్ఞతలు తెలిపారు. రమణమ్మ మాట్లాడుతూ తాము చాలా పేద వారమని, తన భర్త శ్రీను తో కూలి పనులకు వెళ్తూ ఉంటామని, నెలకు పది వేల లోపు ఆదాయం వస్తుందని, అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, నెలకు 2500 రూపాయలు చెల్లిస్తామని, చాలా కష్టంగా ఉందని చెప్పారు. తమకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు ఉన్నారని, అమ్మ ఒడి పథకం ప్రయోజనం పొందుతున్నామని చెప్పారు. అప్పు చేసైనా సరే ఇల్లు కట్టుకుంటా మన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఒక లక్ష 80 వేల రూపాయలు సరిపోవని మరికొంత పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లు మంజూరు చేసినందుకు జగనన్నకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు సంయుక్త కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ వెంట మున్సిపల్ ఎస్.ఇ.సంపత్, పబ్లిక్ హెల్త్ ఇ. ఇ చంద్రయ్య, డి.ఇ. అనిల్ తదితర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## సొంతింటి కలలను నిజం చేస్తున్నాం

పిఠాపురం జూలై 1, (న్యూస్ పల్స్) పేదల సొంతింటి కలను నిజం చేసిన మహనీయుడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని,పదికాలాలపాటు ఆయన ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలంతా కోరుకుంటున్నారని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు."జగనన్న అందరికీ ఇళ్ళు" పథకంలో భాగంగా గొల్లప్రోలు నగరపంచాయతీ పరిధిలోని "జగనన్న హౌసింగ్ కాలనీలో లబ్ధిదారుల ఇళ్ళ నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పెండెం దొరబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సుమారు మూడు వేల మంది లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే దొరబాబు నూతన గృహ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి,శంకుస్థాపన చేశారు.అనంతరం లబ్ధిదారులతో ఎమ్మెల్యే దొరబాబు మాట్లాడారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు ఎమ్మెల్యే దొరబాబును ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొరబాబు మీడియాతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ ఛైర్ పర్సన్ గండ్రేటి మంగతాయారు,వైస్ ఛైర్ పర్సన్ తెడ్లపు అలైఖ్యారాణి,పిఠాపురం ఏఎంసీ ఛైర్మన్ తెడ్లపు చిన్నారావు,కౌన్సిలర్లు గంటా అప్పలస్వామి,గండ్రేటి రాము,వైసీపీ నాయకులు మొగలి అయ్యారావు,జ్యోతుల భీముడు,పర్ల రాజా,దాసం లోవబాబు,హౌసింగ్ ఏఈ కొత్తెం ఏసుబాబు,మున్సిపల్ కమిషనర్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## గజపతినగరంలో ఎమ్మెల్యే అప్పలనర్సయ్య పర్యటన

విజయనగరంజూలై 1, (న్యూస్ పల్స్) విజయనగరం జిల్లా గజపతినగరం రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న జగనన్న కాలనీ మెగా గ్రౌండింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య పాల్గొన్నారు లబ్ధిదారులతో శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొని జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారు. నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇల్లు ఇచ్చే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నామని లబ్దిదారులు అందరూ ముందుకు వచ్చి త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. కాలనీల్లో లబ్ధిదారులు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తోపాటు స్థానిక నాయకులు గార తవుడు, మండల సురేష్, బెల్లాన త్రినాధరావు.పురిటిపెంట సర్పంచ్ విజయలక్ష్మిగారు .పీఏ సీఎస్ ప్రెసిడెంట్. కరణం ఆదినారాయణ .ఏ. ఎం. సీ .ఛైర్మన్ ముత్యాల నాయుడు .హౌసింగ్ డీఈ .ఏఈ. ఎమ్మార్వో .వైసీపీ కార్యకర్తలు .సచివాలయం సిబ్బంది. వాలంటీర్లు . తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు వేళ స్వచ్ఛంద సంస్థల వితరణ ప్రశంసనీయం

### గూడూరు శాసనసభ్యులు వరప్రసాద్

నెల్లూరు జూలై 1, (న్యూస్ పల్స్) కరోనా వైరస్ విపత్తు వేళ సంఘ సేవా సంస్థలు అందిస్తున్న సహకారాలు, వితరణ ఎంతో హర్ష దాయకమని గూడూరు శాసనసభ్యులు వరప్రసాద్ ప్రశంసించారు. గూడూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు లో ప్రజలకు అత్యవసర వేళ ప్రాణవాయువు అందించేందుకు 27 లక్షల రూపాయలు విలువ కలిగిన 27 ప్రాణవాయువు యంత్రాలను ఎ. అర్. డి. సేవా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ ఆర్ డి బషీర్ ఆధ్వర్యంలో ఇండియా, యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థలు రంగా వితరణ ఇవ్వడం అభినంద నీయమని ఆయన కొనియాడారు. సుమారు 30 సంవత్సరాలుగా అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్యంగా తీరప్రాంత మత్స్యకారులకు ప్రత్యేకంగా గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి, ఆదుకున్న ఘనత ఆశంస్త ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ బషీర్ కే దక్కుతుంది ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించడం ఆషామాషీ కాదని ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటూ, అంచెలంచెలుగా బషీర్ ఎదిగి బడుగు బలహీన వర్గాల ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని బషీర్ సేవలను కొనియాడారు . ఈ సందర్భంగా ఏ ఆర్ డి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బషీర్ మాట్లాడుతూ ఎ. ఆర్. డి. స్వచ్ఛంద సేవాసంస్థ ద్వారా 10 లీటర్ల సాంద్రత గల 27 ఆక్సిజన్ కాన్సెంట్రేటర్లను గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులు వెలగపల్లి వర ప్రసాద్ ద్వారా, 10 గూడూరు , 2 చెన్నూరు, 10 కోట, 5 బాలి రెడ్డి పాలెం ఆసుపత్రులకు వితరణగా ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణ,వైద్యులు, సిబ్బంది రేణుకాదేవి, ఎ. ఆర్. డి. స్వచ్ఛంద సంస్థ సిబ్బంది హుస్సేన్, ఏడుకొండలు, రవి సొంసేఖర్, హైమవతి తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశా నుంచి యదేచ్ఛగా గంజాయి రవాణా



అదిలాబాద్, జూలై 1, (న్యూస్ పల్స్)మన్యంలో అక్రమ గంజాయి రవాణా జోరుగా సాగుతున్నది. వర్షాకాలం కావడంతో స్మగ్లర్ల కు అనుకూలంగా మారింది. ఆంధ్రా చెక్ పోస్టులు ప్రేక్షక పాత్ర పోషిస్తుండటంతో స్మగ్లర్లకు అడ్డుఅదుపు లేకుండాపోయింది. ఒడిశా రాష్ట్రం మీదుగా ఆంధ్రా, తెలంగాణకు భారీగా గంజాయి ని తరలిస్తున్నారు. గతంలో అనేకసార్లు భద్రాచలంలో గంజా యి పట్టుబడగా, ఇతర ప్రాంతాలకు చెందిన కొందరు స్మగ్లర్లు భద్రాచలం, సమీప ఆంధ్రా ప్రాంతాల్లో మకాం వేసి ఈ అక్రమ గంజాయి రవాణా సాగిస్తున్నట్లు తెలుస్తున్నది.వర్షాకాలం కావడంతో గంజాయి తరలింపునకు అనుకూలమైన పరిస్థితులు ఉండటంతో ఈ వ్యాపారాన్ని యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన గంజాయి స్మగ్లర్లు భద్రాచలం పట్టణం, ఆంధ్రాలోని కొన్ని ప్రాంతాల్లో తలదాచుకొని గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నారు. వీరికి స్థానికుల సహకారమున్నట్లు ప్రచారం జరుగుతోంది. కారులో తరలిస్తున్న గంజాయిని పట్టుకునే ప్రయత్నం సీఆర్‌పీఎఫ్ చేయగా, వారిని తప్పించుకొని కారు స్పీడ్‌గా దూసుకెళ్లి డివైడర్‌ను ఢీకొట్టి కారు ఆగింది. ఈ క్రమంలో అటుగా వెళ్తున్న ప్రయాణికులు భయాందోళనకు లోనయ్యారు.

# తెలుగుదేశం పార్టీ నాయకులను విమర్శించే స్థాయి మీకు లేదు

కౌతాళం జూలై 1,( విభారె) ప్రజ సమస్యలు పై ప్రజా అభివృద్ధి పనులు మని బాపురం లో వైసిపి కార్యకర్తలు ఏకాంబ రెడ్డి, గురునాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీనాయకులను విమర్శించే స్థాయి, హక్కు వైసీపీ కార్యకర్తలకు లేదని, దిగజారుడు మాటలు,మాట్లాడే మీరు వైసీపీ కార్యకర్తలేన, ప్రజ సమస్యలపై నిరంతరం కృషి చేసి గ్రామ అభివృద్ధి కి తోడ్పడలి అంతే గాని మా పార్టీ జోలికి వస్తే ఎక్కడికైనా సమాధానం చెబుతామని తెలుగుదేశం యువ నాయకులు సుధీర్ రెడ్డి, సురేష్ నాయుడు, కొట్రేష్ గౌడ్ వైసిపి శ్రేణులు పై మండిపడ్డారు. గురువారం జిల్లా ఉపాధ్యక్షులు స్థానిక నివాసంలో పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతూ మహేష్ అనే యువకుడు సచివాలయం 3గంటల కు బంద్ చేస్తున్నారు అనే విషయం పై స్పందించలి అంతే గాని వేరె ఉరినుంచి వచ్చి బాపురం లొ ప్రెస్ మీట్ ఇవ్వడం ఏంటని ,ప్రశ్నించారు. ఏ విషయం పై తెలుగుదేశం ను విమర్శించడం అర్థం కాలేదని ఏ విషయం పై చర్చ కు సిద్దం అని అన్నారు ప్రజా సమస్యలపై లేక దిగజారిన మాట్లాడం కోసమా అని ప్రశ్నించారు.. ప్రజా సమస్యలపై కృషి చేయి అంతేగాని నోరువుంది కాదని విమర్శిస్తే ప్రజలే బుద్ధి చెబుతారని హితవుపలికారు. గ్రామ వలేంటీర్లు నాయకులకు వత్తాసుపలుకుతున్నారని నేను ఎక్కడ నిరూపించలో నిరూపిస్తానని సుదీర్ రెడ్డి పేర్కొన్నారు.టీడీపి హయాంలో సర్పంచ్ లకు ప్రాధాన్యత ఇవ్వలేదని అంటున్నారు.మీ హయాంలో దమ్ముల దీన్నే సర్పంచ్ కు మీరెంత ప్రాధాన్యత ఇస్తున్నారో ఎంత అడ్డుపడుతున్నరో తెలుస్తూ ఉందని,పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నాము అంటున్న ఏకంబ రెడ్డి టీడీపి హయాంలో హార్టికల్చర్ కింద

**సుధీర్ రెడ్డి**

**ఎవరు ఎంత లబ్ది పొందారో చర్చకు సవాల్‌చర్చ కు సిద్ధం !**

**ఎ సమస్య పైన అభివృద్ధి పైన, దిగజారుడు మాటలు తగ్గించండి సురేష్ నాయుడు**

**బురదజల్లే ప్రయత్నలుమని ప్రజాసమస్యలపై పోరాడండి కోట్రేష్ గౌడ్**

**మీరిచ్చే పథకాలు అన్ని కోతలె అన్ని రద్దులే**

ఒక ట్రాక్టర్,14లక్షల ,ఉద్యానవన ము స్కీమ్కింద తీసుకున్నారని మ గ్రామాలో 25 పింఛన్లు తీసివేశరని దీనికి ఏకంబ రెడ్డి సమాధానం చెప్పాలని పేర్కొన్నారు.తెలుగుదేశం చేసిన అభివృద్దే మిరుచేసిన్నట్టు చెప్పుకోవడం సిగ్గుచేటని మీ విషయాలు ఎమ్మెల్యే కు తెలిస్తే మిమ్మల్నే తిడుతారని హితవు పలికారు. 9 నవరత్నాలు పెరుచెప్పుకునే మీకు తెలుగుదేశం హయాంలో 200 పైగా పథకాలు లబ్ధిపొందలేద అని,హత్య రాజకీయలు,అవినీతి రాజకీయాలు చేసింది మిరని ప్రజలకు తెలుసు మా సహనాన్ని పరీక్షించ వద్దని మీరిచ్చే పథకాలు లో అన్ని కోతలె, అన్ని రద్దులే అని సురేష్ నాయుడు ప్రశ్నించారు.ఎవరు ఎంత లబ్ది పొందరో చర్చ లో తెలుద్దాం రండి అని సవాల్ విసిరారు.ప్రజలు విసుగు చెందిఉన్నారని ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సుదీర్ రెడ్డి, సురేష్ నాయుడు, వెంకటపతి,కొట్రీష్ గౌడ్, విరేశ్, కాశీ, రాహిమాన్, మంజు,మెగానాథ్, తదితరులు ఉన్నారు.

# శ్రీవారి భక్తులకు మరింత పారదర్శక సేవలు

**- అదనపు ఈవో ఏ.వి.ధర్మారెడ్డి**

తిరుమల జులై 01 తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు మరింత పారదర్శక సేవలు అందించేందుకు టిటిడి కౌంటర్లను మరింత నైపుణ్యంతో నిర్వహించనున్నట్లు అదనపు ఈవో శ్రీ ఏ.వి.ధర్మారెడ్డి తెలిపారు. ఇందుకుగాను వృత్తి నిపుణత కలిగిన ఏజెన్సీల ద్వారా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా గురువారంనాడు తిరుమలలోని లడ్డూ కౌంటర్లలో ఆయన పూజలు నిర్వహించి ఏజెన్సీ సిబ్బందితో లడ్డూ కౌంటర్లలో సేవలను ప్రారంభించారు. అనంతరం అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ టిటిడిలో భక్తులకు విశేష సేవలందిస్తున్న పలు కౌంటర్లను మరింత పారదర్శకంగా, వృత్తి నిపుణతతో నిర్వహించే ఏజెన్సీలను అహ్వానించామన్నారు. ఇందులో బెంగుళూరుకు చెందిన కెవిఎం ఎన్‌ఫో అతి తక్కువ ధరకు టెండరు వేసిందన్నారు. ఇకపై తిరుమలలోని లడ్డూ కౌంటర్లు, కల్యాణ కట్ట తలనీలాలు సమర్పిచే భక్తులకు టోకెన్లు ఇచ్చే కౌంటర్లు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో దర్శనం టికెట్లు స్కానింగ్ కౌంటర్లు, తిరుపతిలోని ఎస్‌ఎస్‌డి కౌంటర్లు, అలిపిరి టోల్‌గేట్ వద్ద ఉన్న కౌంటర్లు ఈ ఏజెన్సీ చేత నిర్వహించబడతాయన్నారు. తిరుమల, తిరుపతిలలో యాత్రికులకు సేవలందించే 164 కౌంటర్లలో మూడు షిఫ్టులలో నడపడానికి 430 మంది సిబ్బంది అవసరమని చెప్పారు. కౌంటర్లలో విధులు నిర్వహించే సిబ్బందికి ఒక వారం పాటు శిక్షణ ఇచ్చామన్నారు. వారి వేతనాలు ప్రభుత్వ కనీస వేతన నిబంధనల ప్రకారం ఉంటాయని, ఇపిఎఫ్, ఇఎస్‌ఐ ప్రయోజనాలు కల్పిస్తామని చెప్పారు. కౌంటర్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉ ండేందుకు రోటేషన్ పద్ధతిలో వారం వారం ఈ సిబ్బందిని మార్చనున్నట్లు వివరించారు.అనంతరం లడ్డూ కౌంటర్లలో లడ్డూల పంపిణీని పరిశీలించారు. అనంతరం బూంది పోటును పరిశీలించి పలు సూచనలు చేశారు.

# పట్టాల పంపిణీ చేసిన లబ్ధిదారునికి పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలి సిపిఐ

ఎమ్మిగనూరు జూలై 1,( విభారె) జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద ప్రజలకు పట్టాలు ఇచ్చి పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వమే నిర్మిస్తుందని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఇంటికి 1,80,000 మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుంది మిగతాది లబ్ధిదారుడు చెల్లించాలని ప్రభుత్వం మెలిక పెట్టడం జరిగిందని, పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వమే భరించాలని కోరుతూ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో కలగట్ల గ్రామంలో నిరసన వ్యక్తం చేస్తూ పంచాయతీ సెక్రెటరీ వినతి పత్రం ఇవ్వడం జరిగిందిని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి యం. సత్తెన్న, ఏఐటియుసి తాలూకా కార్యదర్శి బాలరాజు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజీవ్, లు తెలిపారుఅనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇల్లు లేనటువంటి నిరుపేదలకు వైయస్సార్ ప్రభుత్వం పట్టా ఇచ్చి ఇల్లు నిర్మించే ఇస్తుందని గతంలో అనేక సందర్భాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇ జగన్మోహన్ రెడ్డి గారు చెప్పడం జరిగిందిని, కాబట్టి ఆ పద్ధతిలోనే బడుగు బలహీన వర్గాలకు పైసా ఖర్చు లేకుండా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కె సి జబ్బర్, ఆంజనేయ, మల్లికార్జున గౌడ్,మునెప్ప, ఉరుకుంద, నరసింహులు, బజారి, తదితరులు పాల్గొన్నారు.

# పుల్లని త్రేన్పులను తొలగించడానికి పసుపును ఎలా ఉపయోగించాలి



పసుపును వేలాది సంవత్సరాలుగా ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. పసుపు కడుపులో చికాకులు మరియు జీర్ణ సమస్యలతో సహా అనేక అనారోగ్యాలకు మరియు అనారోగ్యకరమైన శారీరక పరిస్థితులకు ఉపయోగిస్తారు. పసుపు గుండెల్లో మంట లేదా జలుబుకు సహజమైన నివారణ అని కొన్ని ఆధారాలు సూచిస్తున్నప్పటికీ, దీనికి మద్దతు ఇవ్వడానికి వైద్య ఆధారాలు చాలా తక్కువ. . పసుపులో ప్రయోజనాలను పరిశీలిద్దాం: పసుపులో ప్రయోజనాలను పరిశీలిద్దాం: పసుపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలు ఉన్నాయి. చైనీస్ సాంప్రదాయ ఔషధం మరియు ఆయుర్వేద ఔషధంలో, పసుపును ఆర్థరైటిస్ నివారణకు మరియు రుతు చక్రం కోసం ఉపయోగిస్తారు. జీర్ణక్రియ మరియు పిత్తాశయం పనితీరును మెరుగుపరచడానికి పసుపును కూడా ఉపయోగిస్తారు. ఈ రోజు, పసుపు గుండెల్లో మంట లేదా పుల్లని, ఎర్రబడిన చికాకు మరియు కడుపు పూతలకి ప్రత్యామ్నాయంగా గుర్తించబడింది. మీరు కూర (ఇంగ్లీషులో 'క్రీ' అని కూడా పిలుస్తారు) తింటే, అందులో మీరు పసుపు తప్పనిసరిగా వాడుతుంటారు. ఎందుకంటే కూర రుచితో పాటు మసాలా ఆకర్షణీయమైన రంగును ఇస్తుంది. పసుపులో కర్కుమిన్ అత్యంత చురుకైన అంశం. పసుపులో అపారమైన జీవసంబంధమైన ప్రయోజనాలు ఉన్నాయని నిజం అయితే, పసుపు కర్కుమిన్ భాగం ఈ జీవసంబంధమైన లక్షణాలలో చాలా వరకు బాధ్యత వహిస్తుంది. కర్కుమిన్ ఒక పాలీఫెనాల్ యాంటీ ఆక్సిడెంట్. ఇది శక్తివంతమైన యాంటీ-వైరల్, యాంటీ బాక్టీరియల్ మరియు క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉందని చెబుతారు. మీ నిప్పల్స్ (చనుమొనలు)లో మీకు తరచుగా దురద పెడుతుందా? ఇలా చేస్తే దురద తగ్గుతుందిమీ నిప్పల్స్ (చనుమొనలు)లో మీకు తరచుగా దురద పెడుతుందా? ఇలా చేస్తే దురద తగ్గుతుంది పసుపుపై ??పరిశోధన ఏమి చెబుతుంది? పసుపుపై ??పరిశోధన ఏమి చెబుతుంది? పసుపు ఉత్పత్తి అయిన పసుపు మరియు కర్కుమిన్ యొక్క ఖగోళ భౌతిక లక్షణాలపై అనేక అధ్యయనాలు చూపించినప్పటికీ, పుల్లని లేదా గుండెల్లో మంటపై పసుపు ఎలా పనిచేస్తుందనే దానిపై పరిశోధనలు జరగలేదు. మొత్తానికి, పసుపు ఏదైనా అనారోగ్యానికి ఎలా దోహదపడుతుందో చెప్పడానికి ఇంకా ఖచ్చితమైన ఆధారాలు లేవు. ప్రజలలో పసుపు ఎలా ప్రభావవంతంగా ఉంటుందో తెలుసుకోవడానికి మరింత పరిశోధన చేయవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది. 2007 అధ్యయనం ప్రకారం, గ్యాస్ట్రో-ఎసోఫాగియల్ వ్యాధికి వాపు మరియు ఆక్సీకరణ ఒత్తిడి కారణం - ఇది యాంటీ ఆక్సిడెంట్లు మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీతో చికిత్స చేయాలి. 2011లో నిర్వహించిన ఒక ప్రత్యేక అధ్యయనం ప్రకారం, కర్కుమిన్ లోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు శ్వాసకోశ లేదా గుండెల్లో మంటను నివారించాయి. పసుపు మరియు దానిలోని ఔషధ అంశాలు, కర్కుమిన్, యాంటీ-ఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉన్నాయని చెబుతారు, ఇది పసుపు కిణ్వ ప్రక్రియను అధిగమిం చగలదు. పసుపుపై ??మరింత పరిశోధనలు ప్రస్తుతం జరుగుతున్నాయి. కర్కుమిన్ యాంటీ-ట్యూమర్, యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ-ఆక్సిడెంట్ లక్షణాలపై కాంతిని ప్రసరింపచేసే 2019 లో ప్రచురించబడిన ఒక వ్యాసం జీర్ణవ్యవస్థ సమస్యల చికిత్సపై ఒక అధ్యయనం జరిగింది. కర్కుమిన్ నాన్-స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ (ఔ-హాంఎఆ లు) మరియు తీవ్రమైన దుష్ప్రభావాలకు కారణమయ్యే ఇతర ఔషధాలను తీసుకోవడం ద్వారా జీర్ణవ్యవస్థకు నష్టం జరగకుండా చేస్తుంది. ఇది కడుపు పూతకు కారణమయ్యే బ్యాక్టీరియాను ట్రాక్ చేస్తుంది, పూతల నుండి ఉపశమనం పొందటానికి సహాయపడుతుంది మరియు జీర్ణవ్యవస్థలో అభివృద్ధి చెందగల క్యాన్సర్ కణాలను చురుకుగా నాశనం చేస్తుంది. మీ ఇంట్లో చీమలు బెడదను భరించ లేకున్నారా? ... ఇలా చేయండి ... పారిపోతాయి ...మీ ఇంట్లో చీమలు బెడదను భరిం చలేకున్నారా? ... ఇలా చేయండి ... పారిపోతాయి ... కిణ్వ ప్రక్రియ చికిత్సకు పసుపును ఎలా ఉపయోగించాలి? కిణ్వ ప్రక్రియ చికిత్సకు పసుపును ఎలా ఉపయోగించాలి? పసుపు కాండం లేదా కాడ్సను ఎండబెట్టి చక్కటి పొడి చేసుకోవచ్చు. ఈ పొడిని నేరుగా లేదా వంట పదార్థాలతో కలిపి ఉ పయోగించవచ్చు. మీరు తయారుచేసే అన్ని పదార్థాలకు పసుపును జోడించకపోతే లేదా ఒక కప్పు పసుపు టీ తాగకపోతే, ఈస్ట్ చికిత్సకు కావలసినంత పసుపు తినడం మీకు కష్టమవుతుంది

# ధావన్, పృథ్వీ షా మ్యూజిక్ అండ్ మైమ్ గేమ్ చూశారా.. వీడియో

కొలంబో: శ్రీలంక టూర్‌కు వెళ్లిన ఇండియన్ టీమ్ క్వారంటైన్‌లో ఎంజాయ్ చేస్తోంది. స్టాండిన్ కెప్టెన్ శిఖర్ ధావన్, ఓపెనర్ పృథ్వీ షా ఓ ఫన్నీ గేమ్ ఆడుతూ టైంపాస్ చేస్తున్న వీడియోను బీసీసీఐ తన ట్విటర్‌లో పోస్ట్ చేసింది.



ఈ గేమ్ పేరు మ్యూజిక్ అండ్ మైమ్ గెస్సింగ్ గేమ్. అంటే ఒకరు హెడ్‌ఫోన్స్ పెట్టుకుంటే వాళ్ల చెవుల్లో పెద్ద సౌండ్‌తో మ్యూజిక్ ప్లే అవుతుంటుంది. మరో వ్యక్తి ఏదైనా పదం చెబుతున్నట్లుగా పెదవులు కదిలిస్తారు. ఆ వ్యక్తి ఏం చెప్పారో మ్యూజిక్ వింటున్న వ్యక్తి గెస్ చేయాలి. ఇలా ధావన్, పృథ్వీ షా మధ్య సరదాగా సాగిన ఆటకు సంబంధించిన చిన్న వీడియో క్లిప్‌ను ట్విటర్‌లో పోస్ట్ చేసింది బీసీసీఐ. దీనికి సంబంధించిన ఫుల్ వీడియో బోర్డు వెబ్‌సైట్‌లో ఉంది.

# హాలీవుడ్ లో మోస్ట్ పాపులర్ భారతీయ తారలు



అనాదిగా హాలీవుడ్ తో భారతీయ నటీనటులకు ఉన్న అనుబంధం గురించి ఇక్కడివారికి తెలిసింది తక్కువే. దశాబ్దాలుగా మనవాళ్లు పాశ్చాత్య దేశాల సినిమాల్లో టీవీ వెబ్ సిరీస్ లలో నటిస్తూ మంచి పేరు తెచ్చుకుంటున్నా భారతీయ ఆరిజన్ లో పెద్దగా తెలియని వారున్నారు.హాలీవుడ్ లో మోస్ట్ పాపులర్ భారతీయ తారల పేర్లు పరిశీలిస్తే తొలిగా గ్లోబల్ ఐకన్ ప్రియాంక చోప్రా పేరు వినిపిస్తుంది. ఇండియాతో పాటు హాలీవుడ్ లో సమానంగా ప్రాచుర్యం పొందిన స్టార్ గా పీసీ కి వీరాభిమానులున్నారు. భారతీయ సంతతికి చెందిన నటుల జాబితాలో ది జంగిల్ బుక్ లో మోగ్లీకి ప్రధాన పాత్ర పోషించిన నీల్ సేథి పేరు మార్మోగింది. డెడ్ పూల్ నుండి ఇండియన్ క్యాబీ డోపిందర్ గానూ అతడు కనిపించారు.ప్రియాంక చోప్రా ఇప్పటివరకు బాలీవుడ్ తారలెవరూ అందుకోలేని స్థానాన్ని అందుకుంది. పీసీ అమెరికన్ టీవీ సిరీస్ క్వాంటికో లో నటించిన తర్వాత అంతర్జాతీయ బిల్ బోర్డ్ జాబితాని శాసించింది. పీసీ ప్రతిష్ఠాత్మక పీపుల్స్ ఛాయిస్ అవార్డులను సొంతం చేసుకుంది. పీసీ అనేక అంతర్జాతీయ పత్రికల కవర్ పేజీలను అలంకరించడంతో పాటు క్వాంటికో రెండవ సీజన్ లో కనిపించింది. ప్రస్తుతం మ్యాట్రిక్స్ 4 మూవీ సహా పలు వెబ్ సిరీస్ లలో నటిస్తోంది.న్యూయార్క్ నుండి వచ్చిన భారతీయ మూలాలున్న బాలకుడు నీల్ సేథి. ది జంగిల్ బుక్ నటుడిగా సుపరిచితం. బిల్ ముర్రే- బెన్ కింగ్స్లీ- ఇద్రిస్ ఎల్బా- లుపిటా న్యోంగో- స్కార్లెట్ జోహన్సన్ -క్రిస్టోఫర్ వాల్కెన్ స్వరాలు అందించిన జంగిల్ బుక్ చిత్రంలో నీల్.. మోగ్లీ పాత్రలో నటించారు. ఈ పదేళ్ల వయస్సు పాత్ర కోసం ఆడిషన్ చేసిన వేలాది మంది పిల్లల నుండి అతడిని ఫైనల్ చేశారు. ప్రస్తుతం అతడు పశ్చిమంలో తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్నాడు.డెడ్ పూల్ లో భారతీయ సంతతికి చెందిన టాక్సీ డ్రైవర్ కరణ్ సోని అకా డోపిందర్ పాత్ర ఆసక్తిని కలిగిస్తుంది. హిట్ టీవీ సిరీస్ హీరోస్ లో జన్యు శాస్త్రవేత్త మొహిందర్ సురేష్ పాత్రకు అంతర్జాతీయ టెలివిజన్ లో బాగా ప్రాచుర్యం పొందిన ముఖాల్లో సెంధిల్ రామమూర్తి ఒకరు. యుఎస్ లో పుట్టి పెరిగిన పొడగరి అందగాడు సెంధిల్ కన్నడిగ .. కోవర్ట్ ఎఫైర్స్ అనే మరో టీవీ సిరీస్ లో విల్ కాక్స్ పాత్ర పోషించినందుకు ఆయన చాలా పాపులరయ్యారు.దేవ్ పటేల్- ఫ్రీదా పింటో జంట స్లమ్డాగ్ మిలియనీర్ తో పాపులరయ్యారు. ఉత్తమ చిత్రంగా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది ఈ చిత్రం. నటీనటులు హాలీవుడ్ లో పెద్ద పేరు తెచ్చుకున్నారు. ఫ్రీదా ఆ తర్వాత అనేక చిత్రాలలో నటించింది. 'రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్'వ లోనూ కథానాయిక. వివిధ అంతర్జాతీయ అవార్డులు ఈవెంట్లలో ఆమె అద్భుతమైన రెడ్ కార్పెట్ ప్రదర్శనల కారణంగా బాగా వెలుగులోకి వచ్చింది.ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని సెయింట్ స్టీఫెన్స్ నుండి గ్రాడ్యుయేట్ అయిన సూరజ్ శర్మ ఆస్కార్ చిత్రం లైఫ్ ఆఫ్ పై లో ప్రధాన పాత్ర పోషించాడు. ఇర్ఫాన్ ఖాన్ - టబులు తన తల్లిదండ్రులుగా కనిపించారు. ఈ చిత్రం నాలుగు అకాడమీ అవార్డులను పొందగా ఈ ఢిల్లీ కుర్రవాడు బాఫ్టా రైజింగ్ స్టార్ అవార్డుకు ఎంపికయ్యాడు. దర్శకుడు ఆంగ్ లీ అమాయకంగా కనిపించే పైని సూరజ్ లో చూశాడు. యువ భారతీయుడు రింకు సింగ్ హాలీవుడ్ లో మిలియన్ డాలర్ ఆర్మ్ తో పాపులరయ్యాడు. ఇది మాత్రమే కాదు.. అతను ప్రముఖ టీవీ సిరీస్ హోంల్యాండ్ లో అయాన్ ఇబ్రహీం పాత్ర పోషించాడు. అతను ఏదో ఒక రోజు హాలీవుడ్ టాప్ నటుడిగా ఎదిగినా ఆశ్చర్యపోనవసరం లేదు.నెవర్ హ్యావ్ ఐ ఎవర్ లో మైత్రేయి రామకృష్ణన్ నటించారు. నెట్ ఫ్లిక్స్ ఫిల్మ్ ద నెదర్ ఫీల్డ్ గాల్స్ లోనూ అవకాశం దక్కించుకున్నారు.

# జక్కన్న అస్సలు వెనక్కి తగ్గడం లేదుగా..!


వెండితెరపై వండర్స్ క్రియేట్ చేసి దర్శకధీరుడు అనిపించుకున్న రాజమౌళి.. సినిమాని ప్రారంభించిన తర్వాత ఎప్పుడు పూర్తి చేస్తాడు.. ఎప్పుడు విడుదల చేస్తాడు అనే విషయాలు మర్చిపోవాలని ఇండస్ట్రీలో చెప్పుకుంటుంటారు. ఎందుకంటే ప్రతీ సీన్ పర్ఫెక్ట్ గా రావాలని తపించే జక్కన్న.. ఒక సినిమా చేయడానికి ఎక్కువ సమయమే తీసుకుంటాడు. cబాహుబలిc రెండు భాగాలు చేయడానికి ఐదేళ్లు తీసుకున్న రాజమౌళి.. ప్రస్తుతం తెరకెక్కిస్తున్న ccఆర్.ఆర్.ఆర్cc చిత్రానికి మూడేళ్లకు పైగా సమయాన్ని తీసుకుంటున్నారు.యంగ్ టైగర్ ఎన్టీఆర్ - మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోలుగా రూపొందిస్తున్న ఈ సినిమా షూటింగ్ రెండు పాటలు మినహా పూర్తయింది. కరోనా మహమ్మారి అడ్డు తగలకపోతే ఎప్పుడో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చేది. గత ఏడాది సమ్మర్ లో రిలీజ్ చేస్తామని స్టార్ట్ చేసిన c===c.. ముందుగా 2021 సంక్రాంతికి.. ఆ తర్వాత దసరాకు వాయిదా పడింది. కోవిడ్ సెకండ్ వేవ్ నేపథ్యంలో ఈసారి కూడా చెప్పిన తేదీకి రావడం కష్టమే అనే పరిస్థితులు వచ్చాయి. అయితే తాజాగా విడుదల చేసిన పోస్టర్ తో cఆర్.ఆర్.ఆర్c రిలీజ్ డేట్ పై రాజమౌళి క్లారిటీతో ఉ న్నాడేమో అనిపిస్తోంది.ఇటీవలే తిరిగి ట్రిపుల్ ఆర్ షూటింగ్ స్టార్ట్ చేసిన జక్కన్న టీమ్.. తాజాగా ఎన్టీఆర్ - రామ్ చరణ్ లు బైక్ పై వస్తున్న ఓ ఫోటోని వదిలారు. హీరోలిద్దరూ ఇప్పటికే రెండు భాషల్లో తమ డబ్బింగ్ ను పూర్తి చేశారని కూడా వెల్లడించారు. ఈ సందర్భంగా పోస్టర్ లో అక్టోబర్ 13 అంటూ విడుదల తేదీని ప్రస్తావించడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఎందుకంటే కరోనా కారణంగా లేట్ అవుతూ వచ్చిన ఈ మూవీ మళ్ళీ వాయిదా పడుతుందని గట్టిగా ఫిక్స్ అయ్యారు




# శ్రీదేవి భర్త మళ్లీ పవన్ తో మూవీ?

బాలీవుడ్ లో సూపర్ హిట్ అయిన పింక్ ను తెలుగు మరియు తమిళ రీమేక్ రైట్స్ ను దక్కించుకుని శ్రీదేవి భర్త బోనీ కపూర్ రీమేక్ చేసిన విషయం తెల్సిందే. తమిళంలో సొంతంగానే రీమేక్ చేసిన బోనీ కపూర్ తెలుగులో మాత్రం దిల్ రాజు తో కలిసి నిర్మించాడు. వకీల్ సాబ్ నిర్మాణంలో బోనీ కపూర్ భాగస్వామ్యం కొద్ది మొత్తం మాత్రమే. కాని త్వరలోనే ఆయన పూర్తి స్థాయిలో తెలుగులో ఒక సినిమాను రీమేక్ చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. మలయాళంలో సూపర్ హిట్ అయిన c1c సినిమా రీమేక్ రైట్స్ ను బోనీ కపూర్ దక్కించుకున్నాడు.ఇండియాలోని అన్ని భాషల్లో రీమేక్ చేసేందుకు గాను ఆయన హోల్ సేల్ గా రీమేక్ రైట్స్ ను దక్కించుకున్నాడు. హిందీలో మొదట ఈ సినిమాను రీమేక్ చేసి ఆ తర్వాత తమిళం మరియు తెలుగులో కూడా రీమేక్ చేసే ఉద్దేశ్యంతో ఆయన ఉన్నాడని తెలుస్తోంది. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ తో రూపొందిన వన్ సినిమా లో మమ్ముటీ సీఎంగా కనిపించాడు. అవినీతి మంత్రులు.. వారిపై చర్యల నేపథ్యంలో సాగే ఈ సినిమా మలయాళంలో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. డైరెక్ట్ ఓటీటీ ద్వారా విడుదల అయిన ఈ సినిమా కు సంతోష్ విశ్వనాథ్ దర్శకత్వం వహించాడు.తెలుగు లో ఈ సినిమాను పవన్ కళ్యాణ్ తో రీమేక్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయంతో బోనీ కపూర్ ఉన్నాడట. త్వరలోనే సినిమా రీమేక్ పనులు మొదలు పెట్టబోతున్నాడు.

# హరిహర.. ఆగ్రా కోట అద్భుతం




పవన్ కళ్యాణ్ ప్రస్తుతం చేస్తున్న అయ్యప్పనుమ్ కోషియుమ్ రీమేక్ కంటే కూడా అధికంగా క్రిష్ దర్శకత్వంలో చేస్తున్న హరి హర వీరమల్లు సినిమా పై అంచనాలు భారీగా ఉ న్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా దర్శకుడు క్రిష్ భారీగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. దాదాపు 150 కోట్లతో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. ఈ సినిమా పీరియాడిక్ మూవీ అవ్వడంతో భారీ సెట్టింగ్ లు వేయిస్తున్నారు. ఛార్మినార్ సెట్ ను భారీగా ఈ సినిమా కోసం వేశారని ఇటీవలే వార్తలు వచ్చాయి.ఈ సినిమాలో కేవలం ఛార్మినార్ సెట్ మాత్రమే కాకుండా ఇంకా పలు పెద్ద పెద్ద ఛారిత్రాత్మక రూపాలను రీ క్రియేట్ చేసి చూపించబోతున్నారు. అందులో భాగంగా ప్రస్తుతం ఈ సినిమా కోసం ఆగ్రా కోట సెట్టింగ్ వేయిస్తున్నారట. జులై నెలలో ఈ సినిమా షూటింగ్ అక్కడే జరుగుతుందని అంటున్నారు. సినిమాలోని కీలక సన్నివేశాలను అందులో చిత్రీకరించేందుకు గాను అన్ని విధాలుగా మెరుగులు దిద్దుతున్నారు. అద్భుతమైన ఆగ్రా కోట సినిమా లో ఛార్మినార్ సెట్ తరహాలో ప్రత్యేక ఆర్షణగా నిలుస్తుందని యూనిట్ సభ్యులు అంటున్నారుపవన్ కళ్యాణ్ ఇప్పటి వరకు ఎప్పుడు టచ్ చేయని జోనర్ ఇది. కనుక అభిమానులు క్రిష్ పై చాలా నమ్మకంతో ఎదురు చూస్తున్నారు. భారీ సెట్టింగ్స్ తో సినిమాను ఎక్కడికో తీసుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. క్రిష్ చేసిన ఇలాంటి ప్రయత్నాలు అన్ని కూడా మంచి విజయాలను సొంతం చేసుకున్నాయి. కనుక ఖచ్చితంగా ఈ సినిమా కూడా ఆకట్టుకుంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**